# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

శనివారం 06, సెప్టెంబర్ 2025 | 16 పేజీలు




## జగిత్యాలలో ట్రాన్స్‌జెండర్‌లు ట్రాఫిక్ విధులు

గణేశ్ నిమజ్జన ట్రాఫిక్ నియంత్రణలో ట్రాన్స్‌జెండర్‌లు

హైదరాబాద్ తర్వాత రెండవ జిల్లాగా ట్రాఫిక్ నియంత్రణ బాధ్యతల్లో ట్రాన్స్‌జెండర్

2వ పేజీలో...



## గణేష్ నిమజ్జనం కోసం.. పటిష్ట ఏర్పాట్లు

**పోలీస్ కమిషనర్‌గౌస్ ఆలం**

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త: కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ పరిధిలో గణేష్ నిమజ్జనం ప్రశాంతంగా, సురక్షితంగా జరిగేలా పటిష్టమైన భద్రతా చర్యలు తీసుకున్నట్లు కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌస్ ఆలం తెలిపారు.

2 లో..



## యూరియా కోసం అల్లాడుతున్న రైతులు

**బిఆర్ఎస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్**

బుగ్గారం, ప్రభాతవార్త 5

జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం బుగ్గారం మండలంలో బిఆర్ఎస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొన్న మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా

2 లో..



## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగవంతం

ఆసక్తి చూపుతున్న లబ్ధిదారులు

ఇబ్బంది కలగకుండా బిల్లుల చెల్లింపు

కొనసాగుతున్న అధికారుల పర్యవేక్షణ

**జగిత్యాల బ్యూరో,,ప్రభాతవార్త :** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ గృహాల నిర్మాణ పనులు వేగవంతంగా జరుగుతున్నాయి. ఒక్కొక్క నియోజకవర్గానికి మొదటి విడతగా 3500 ఇందిరమ్మ గృహాలను కేటాయించిన సంగతి తెలిసిందే. ఏళ్ల తరబడి పక్కా గృహాల కోసం ఎంతోమంది అర్హులు ఎదురుచూస్తున్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత దరఖాస్తులను స్వీకరించి ఇందిరమ్మ గృహాలను మంజూరు చేసిన సంగతి తెలిసిందే. గృహాల నిర్మాణానికి ఇసుక కూడా ఉచితంగా సరఫరా చేస్తూ ప్రభుత్వము నిర్ణయించింది. పేదవాడి సొంతింటి కల నెరవేర్చాలని ఉద్దేశంతో ప్రభుత్వము ఇందిరమ్మ గృహాల నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. ఈ గృహాల నిర్మాణం నిరంతర ప్రక్రియగా పేర్కొంది.

దశలవారీగా గృహాలను మంజూరు చేస్తూ నిర్మాణం పూర్తిగా వించి ప్రారంభోత్సవము చేయనున్నారు. ఈ క్రమంలోనే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈనెల 3న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలం బెండలపాడు గ్రామంలో



2 లో..

## వేగవంతం.. గృహాల నిర్మాణం

(మొదటి పేజీ తరువాయి..)

ఇందిరమ్మ గృహాలను ప్రారంభించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత 2024 మార్చి 11న భద్రాచలంలో ఇందిరమ్మ గృహాల పథకాన్ని ప్రారంభిస్తున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో తిరిగి అదే జిల్లాలో ఇందిరమ్మ గృహాలను కూడా ప్రారంభించారు. పనులు వేగవంతం జరిగేలా జిల్లా స్థాయిలో అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ఆగస్టు మాసంలో ఇసుక ఉచితంగా ఇవ్వడము బిల్లులు కూడా ప్రభుత్వము చెల్లిస్తూ ఉండడంతో లబ్దిదారులు గృహాల నిర్మాణాన్ని వేగవంతం చేశారు. అధికారులు కూడా ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ముందస్తు చర్యలు తీసుకుంటున్నారు. ప్రభుత్వము ఐదు లక్షలతో గృహాల నిర్మాణము పూర్తి చేసుకోవాలని నిర్ణయించిన సంగతి తెలిసిందే. ప్రభుత్వము ఏ నమూనా ప్రకారము గృహాలను నిర్మించుకోవాలో అదే పద్ధతిలో లబ్ధిదారులు నిర్మిస్తున్నారు. అధికారులు గృహాల నిర్మాణము ఏ స్టేజిలో ఉన్నాయో చూసి అందుకు అనుగుణంగా బిల్లులు చేస్తున్నారు. ప్రభుత్వము ఒక్కొక్క మండలంలో ఒక గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసి గృహాల నిర్మాణము చేపట్టింది. గృహాల నిర్మాణంపై లబ్ధిదారులు అవగాహన పెంచుకున్నారు. బిల్లులు కూడా చెల్లిస్తుండడంతో పనులు వేగవంతం చేశారు. శ్రావణమాసం కావడంతో ఆగస్టు మాసంలో పెద్ద ఎత్తున గృహాల నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమాలు చేపట్టారు. పనులు పురోగతిలో ఉన్నాయి. ప్రభుత్వము వెంటనే బిల్లులు చెల్లిస్తున్నందున లబ్దిదారులంతా యుద్ధ ప్రాతిపదికపై గృహాలను నిర్మించుకోవాలని అధికారులు కోరుతున్నారు. ఆయా నియోజకవర్గాలలో కూడా పనులు వేగవంతం చేసేలా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. కొన్నిచోట్ల నిర్మాణాలు జరుగుతుండగా మరికొన్ని చోట్ల ప్రారంభోత్సవాలు చేస్తున్నారు. గత ప్రభుత్వం హయాంలో డబల్ బెడ్ రూమ్ గృహాలు నిర్మించినప్పటికీ ఎంతోమంది అర్హులకు అందలేదు. కొన్నిచోట్ల నిర్మాణాలు చేసి ప్రారంభోత్సవాలు చేయలేదు. నిరుపయోగంగా ఉన్నాయి. దశాబ్ద కాలంగా గృహాల కోసం ఎదురుచూస్తున్న పేద ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇందిరమ్మ గృహాల మంజూరు చేయడంతో నిర్మాణ పనుల్లో నిమగ్నమయ్యారు. ప్రభుత్వం కూడా లబ్దిదారులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటుంది. మొదట్లో మెటీరియల్ ఇబ్బంది ఉండటం, ఇసుక దొరకకపోవడంతో ఇబ్బందులు పడ్డారు. ఆ తర్వాత ప్రభుత్వం ఇసుక ఉచితంగా అందజేస్తుండటంతో పనులు వేగవంతం అయ్యాయి.

## గణేష్ నిమజ్జనం కోసం పటిష్ట ఏర్పాట్లు

(మొదటి పేజీ తరువాయి..)

గణేష్ శోభాయాత్ర , నిమజ్జనం కోసం దాదాపు 867 మంది పోలీసు అధికారులు, సిబ్బంది, వివిధ క్యాడెట్లు, వాలంటీర్లను విధుల్లో నియమించినట్లు ఆయన చెప్పారు. ఈ బందోబస్తులో ఇద్దరు అడిషనల్ డీసీపీలు, ఐదుగురు ఏసీపీలు, 20 మంది ఇన్స్పెక్టర్లు, 40 మంది ఎస్ఐలు, 350 మంది కానిస్టేబుళ్లు, హెడ్ కానిస్టేబుళ్లు, ఏఎస్ఐలు, 100 మంది హోంగార్డులు, 150 మంది వివిధ క్యాడెట్లు మరియు 200 మంది వాలంటీర్లు పాల్గొంటున్నారు. పోలీస్ కమీషనర్ గౌస్ ఆలం అగ్రికల్చర్ కన్వెన్షన్ హాలులో పోలీసు అధికారులకు నిర్వహించిన బ్రీఫింగ్‌లో పలు సూచనలు చేశారు. నిమజ్జనం పూర్తయ్యే వరకు విధులు కేటాయించిన సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆయన ఆదేశించారు. నగరంలోని సున్నితమైన ప్రాంతాల్లో పటిష్ట భద్రతతో పాటు, రూఫ్‌టాప్ సెక్యూరిటీని కూడా ఏర్పాటు చేశారు. నిఘా కోసం ఇప్పటికే మున్సిపల్ శాఖ ఏర్పాటు చేసిన 750 కెమెరాలతో పాటు, పోలీస్ శాఖ అదనంగా 100 సీసీ కెమెరాలను ఏర్పాటు చేసింది. ఈ కెమెరాల దృశ్యాలను నిరంతరం కమాండ్ కంట్రోల్ సెంటర్ నుండి పర్యవేక్షిస్తున్నారు. అత్యవసర పరిస్థితులను ఎదుర్కోవడానికి, నిమజ్జన ప్రాంతాల్లో అగ్నిమాపక శాఖ ఈతగాళ్లను, లైఫ్ జాకెట్స్, లైఫ్ బోయ్స్ మరియు మొబైల్ బైక్‌లతో సిద్ధంగా ఉంది. వైద్య అధికారులు ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేసి అంబులెన్స్‌లను అందుబాటులో ఉంచారు. విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా చూసేందుకు విద్యుత్ శాఖ సిబ్బంది కూడా మార్గమధ్యంలో అందుబాటులో ఉంటారని సీపీ తెలిపారు. అన్ని శాఖల అధికారులు (విద్యుత్, వైద్య, అగ్నిమాపక, మున్సిపల్) సమన్వయంతో పనిచేయాలని సీపీ సూచించారు. అదనపు క్రేన్ డ్రైవర్లు, శాంతి సంక్షేమ కమిటీ సభ్యులను కూడా అవసరమైన చోట అందుబాటులో ఉంచాలని ఆయన కోరారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, నిమజ్జన కార్యక్రమం ప్రశాంతంగా ముగియడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పోలీస్ కమీషనర్ గౌస్ ఆలం ఆకాంక్షించారు.

## యూరియా కోసం అల్లాడుతున్న రైతులు

(మొదటి పేజీ తరువాయి..)

అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, ఎమ్మెల్సీ ఎల్ రమణ, జిల్లా తొలి జెడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్, డిసిఎంఎస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, ముఖ్య నాయకులు పాల్గొన్నారు. బిఆర్ఎస్ పార్టీ ముందుగా మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద బిఆర్ ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం స్థానిక ముత్యాల పోచమ్మ నల్ల పోచమ్మ ఫంక్షన్ లో ర్వహించిన విస్తృతస్థాయి సమావేశంలో బుగ్గారం మండలం నుండి మాజీ సర్పంచ్ పసర్తి రాజిరెడ్డి తో పాటు కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ఎస్ లో కి భారీ చేరికలు కందువా కప్పి బిఆర్ఎస్ పార్టీ లోకి ఆహ్వానించన మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ కాంగ్రెస్, బీజేపీ పార్టీల నుండి దాదాపుగా 50 మందికి పైగా బీఆర్ఎస్ పార్టీ లో చేరారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో యూరియా బస్తాల కొరకు రైతులు అల్లాడుతున్నారని రోడ్లమీద , సొసైటీల వద్ద, ఫర్టిలైజర్ షాపుల వద్ద గంటల తరబడి నిలుమందం చూస్తుంటే గుండె తరుకు పోతుందని అన్నారు. పది సంవత్సరాల బి ఆర్ ఎస్ పాలనలో ఎన్నడూ కూడా రైతులకు ఎలాంటి ఇబ్బంది రాకుండా చూసుకున్నం అన్నారు రాబోయే స్థానిక ఎన్నికలపై కార్యకర్తలు దృష్టి పెట్టాలని ప్రజలతో అనుక్షణం నిత్యం ప్రజల మధ్య ఉంటూ ప్రజల కొరకు పోరాడాలని రాబోయే ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ సర్పంచ్, ఎంపిటీసీ, జెడ్పిటిసి లను గెలిపించుకోవాలని కార్యకర్తలకు సూచించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు గాలిపెల్లి మహేష్ వివిధ గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు, బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్తలు వివిధ గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాలలో ట్రాన్స్‌జెండర్‌లు ట్రాఫిక్ విధులు






జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త

జగిత్యాల జిల్లా పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో గణేశ్ నిమజ్జనోత్సవం బందోబస్తు లో ట్రాన్స్ జెండర్‌ల చే ట్రాఫిక్ నియంత్రణ చేపట్టడం జరిగింది. హైదరాబాద్ తర్వాత రాష్ట్రంలో ఇలాంటి ముఖ్యమైన ప్రజా సేవా కార్యక్రమ బాధ్యతల్లో ట్రాన్స్ జెండర్‌లను చేర్చిన రెండవ జిల్లా జగిత్యాలగా నిలిచింది. ఈ సందర్భంగా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ...?గణేశ్ నిమజ్జన బందోబస్తులో ట్రాన్స్ జెండర్‌లను భాగస్వామ్యం చేయడం వల్ల సమాజంలో ప్రతి వర్గానికీ గౌరవం, మర్యాద, సమానత్వం అందించే మంచి సందేశం వెళ్తుంది అని పేర్కొన్నారు. తమదైన జీవనశైలిలో ఉండే వీరికి సమాజంలో వివక్షను పోగొట్టడానికి ట్రాఫిక్ విధుల్లోకి తీసుకోవడం జరిగింది అని అన్నారు. ట్రాఫిక్ నియంత్రణలో 11 మంది ట్రాంజెండర్లు ట్రాఫిక్ విధులు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. హైదరాబాద్ తర్వాత రాష్ట్రంలో ఇలాంటి బాధ్యతల్లో ట్రాన్స్ జెండర్‌లను చేర్చిన రెండవ జిల్లా జగిత్యాలగా నిలిచిందని అన్నారు.

## ఎల్కతుర్తిలో ఘనంగా గణపతి నిమర్జనాలు

ప్రభాతవార్త ఎల్కతుర్తి



మండలంలోని వివిధ గ్రామాలలో ఏర్పాటు చేసుకున్న గణపతి ఉత్సవాల సందర్భంగా శుక్రవారం రోజున ఉత్సవాల ముగుస్తున్న సందర్భంగా గ్రామాలలో యువకులు ఘనంగా నిమజ్జనాలను ఏర్పాటు చేసుకున్నారు ఈ సందర్భంగా నిమజ్జనాల కమిటీ నాయకులు మాట్లాడుతూ శుక్రవారం ఏర్పాటు చేసుకోవడం ఆనందదయకమని నిమజ్జనాల దృష్టిలో ఉంచుకొని ఎలాంటి అవ్వవ నిమాలను దృష్టిలో ఉంచుకొని అవాంఛ నిమాలని దృష్టిలో ఉంచుకొని ఉండాలని స్థానిక ఎస్సై ప్రవీణ్ కుమార్ తెలియజేసినప్పటికీ వారి ఆదేశాల మేరకు నిమజ్జనాలను సరైన పద్ధతిలో ఏర్పాటు చేసుకుంటున్నామని వారు అన్నారు అదేవిధంగా మండలంలోని గోపాల్పూర్ దామెర సూరారం పెంచికలపేట తదితర గ్రామాలలో నిమజ్జనాలను యువకులు ఏర్పాటు చేశారు దామెర గ్రామంలో శ్రీ రాజరాజేశ్వరి ఆలయంలో ఏర్పాటు చేసుకున్న నిమజ్జనాలను ఘనంగా నిర్వహించుకున్నారు ఈ కార్యక్రమాలు ఏర్పాటు చేసుకోవడం ఆనందదాయక మని ఈ సందర్భంగా అన్నారు ఈ కార్యక్రమంలో శ్రీ రాజరాజేశ్వర రెడ్డి కమిటీ అధ్యక్షులు లచ్చిరెడ్డి తో పాటు గ్రామ అధ్యక్షులు రామ్ సింగ్ డైరెక్టర్లు మంతుర్తి రాజయ్య.. చింటూ యాదవ్ మైపాల్ రెడ్డి అల్లపు శ్రీకాంత్ నాయకులు కడారి రాజేందర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ ఉప అధ్యక్షులు సుధీర్ తో పాటు గొర్రె కుమార్ కుక్కల రాజు బిజెపి పార్టీ నాయకులు మతుర్తి శ్రీకాంత్ యాదవ్ శ్యాంసింగ్ రగోతం రెడ్డి పాల్గొన్నారు...

## ఉండ్రాళ్ల గణపయ్యకు వీడుకోలు

### వరంగల్ నగరంలో కోలాహలంగా గణేష్ నిమజ్జనం

వరంగల్ క్రైం సెప్టెంబర్ 5 ప్రభాతవార్త

గణపతి నవరాత్రులు పూజలు అందుకుని నిమజ్జనం సందర్భంగా వరంగల్ మహానగరంలో గణేష్ శోభాయాత్రలతో ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. డప్పు చప్పులు కోలాట నృత్యాలతో నగర వీధులు హోరెత్తి పోయాయి. మండపల్లోనే కాకుండా వ్యక్తిగతంగా ఇండ్లల్లో అపార్ట్మెంట్ కాలనీల్లో ఘనంగా నవరాత్రులు నిర్వహించారు. ఈ సందర్భంగా వరంగల్ తూర్పు నియోజకవర్గం 33వ డివిజన్ పెరుకవాడలో సీనియర్ రాజకీయ నాయకులు సామాజిక వేత్త వడ్డె కోటేశ్వరరావు ఇంటి ప్రాంగణంలో తొమ్మిది రోజులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఇంటి సభ్యులతో పాటు కాలనీవాసులతో గణపతి నిమజ్జనం చేశారు. ఈ నవరాత్రుల ఉత్సవాల్లో వడ్డె శ్రీమాన్, దొరం ఆనంద్, వడ్డె కళావతి, తానం శ్రీను, కొప్పుల క్రాంతి, సోంపు, రాజు, సురేష్, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా వినాయక నిమజ్జనం

నర్సంపేట, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త

నవరాత్రులను పురస్కరించుకొని నిర్వహించిన వినాయక చవితి ఉత్సవాలు నేటితో ముగియడంతో భక్తులు వినాయకుని నిమజ్జనాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన గణనాథునికి నిమజ్జన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. దొంతి కుమార్తె అనన్యరెడ్డి చేతుల మీదుగా హన్మకొండలోని పద్మక్షమ్మ గుడివద్ద ఉన్న చెరువులు నిమజ్జనం చేశారు. అదేవిధంగా పట్టణంలోని వాసవి కళ్యాణమండపం అంగడి స్థలం ప్రధాన రహదారులతో పాటు పలు వీధులలో నిర్వహించిన గణపతులను భక్తులు కోలాటాలు, డప్పు చప్పుళ్లతో నృత్యాలు చేస్తూ ఊరేగింపు చేస్తూ పట్టణ శివారులోని దామెర చెరువులో ఘనంగా నిమజ్జన కార్య క్రమాన్ని నిర్వహించారు.

# రక్తదానం చేయండి.. ప్రాణదాతలవ్వండి

**-అన్ని దానాల్లోకెల్లా రక్తదానం గొప్పది**

**-పెద్దపల్లి ఎసిపి గజ్జి కృష్ణ, సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం**




పెద్దపల్లి, ప్రభాతవార్త:

రక్తదానం చేసి, ప్రాణదాతలవ్వాలని పెద్దపల్లి ఎసిపి గజ్జి కృష్ణ, సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం అన్నారు. అన్ని దానాల్లోకెల్లా రక్తదానం చాలా గొప్పదని అన్నారు. మహమ్మద్ ప్రవక్త జన్మదినంను పురస్కరించుకొని శుక్రవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని స్థానిక ఎంబి గార్డెన్‌లో మర్కజే మిలాద్ కమిటీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచానికి శాంతి సందేశం ఇచ్చిన గొప్ప మహనీయుడు మహమ్మద్ ప్రవక్త అని, నేటి యువత మహమ్మద్ ప్రవక్త మార్గం ఎంచుకొని సన్మార్గంలో నడచి కన్న తల్లిదండ్రులకు, దేశానికి మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో దాదాపు 150 మంది వరకు రక్తదానం చేశారని నిర్వాహకులు తెలిపారు. అనంతరం రక్తదానం చేసిన వారికి సర్టిఫికెట్లతోపాటు పండ్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి సిఐ ప్రవీణ్ కుమార్, ఎస్ఐ లక్ష్మణ్ రావు, మోలానా అజీముద్దీన్, మిలాద్ కమిటీ అధ్యక్షులు రఫీ ఉల్లా ఖాన్, ప్రధాన కార్యదర్శి సయ్యద్ సల్లావుద్దీన్ ఖాదిరి, మాజీ కౌన్సిలర్ తబ్రేజ్ ఖాన్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. అదేవిధంగా మహమ్మద్ ప్రవక్త జన్మదినం పురస్కరించుకొని స్థానిక మర్కజే మిలాద్ కమిటీ ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని మానసిక వికలాంగుల కేంద్రంలో మానసిక వికలాంగులకు పండ్లు పంపిణీ చేశారు.

## యువతే రాజకీయాల భవిష్యత్తు



తంగళ్ళపల్లి, ప్రభాత వార్త:

తంగళ్ళపల్లి మండలం కేంద్రంలోని రాజప్రపుల్ల రెడ్డి ఫంక్షన్ హాల్లో యువత రాజకీయాల్లో పాత్ర పై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఆల్ పార్టీ యువ నేతలు పాల్గొని రాజకీయాల్లో తమదైన సత్తా చాటుకోవాలని, ఇకపై యువతకంటూ ఐడెంటిటీ తెచ్చుకోవాలని పిలుపునిచ్చారు. జెండాలు కట్టేది మనమే, జేజేలు పలికేది మనమే, కానీ పదవులు మాత్రం వాళ్లకేనా అంటూ నేతల ప్రసంగం సాగింది. కుట్రలు, కుతంత్రాలను పటాపంచలు చేసి ఎత్తులకు పై ఎత్తులు వేయాలి అని మాట్లాడుకున్నారు. కొట్లాడేది, కేసుల పాలయ్యేది యువతే కానీ పదవులకు మాత్రం అనర్హులం అని చర్చించుకున్నారు. పార్టీలకు భిన్నంగా యువతే అధికారంలోకి రావాలి రావాలని పిలుపునిచ్చారు. ఎన్ని రోజులు వాళ్లను గెలిపిస్తాం ఇక మనమే గెలవాలి అని అన్నారు. గెలిస్తే చరిత్ర, ఓడితే అనుభవం అని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో యువత బరిలోకి దిగి తమ శక్తిని నిరూపించుకోవాలని యువత అంతా ఏకగ్రీవంగా నిర్ణయించుకున్నారు. ఈ కార్యక్రమంలో అన్ని పార్టీల యువ నాయకులు తదితరులు పాల్గొన్నారు..

## జీఎస్టీ తగ్గింపు పండగ కానుక

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:

జీఎస్టీ తగ్గింపుతో పేద, రైతు, మధ్యతరగతి ప్రజలకు ఊరట కలుగుతుందని బిజెపి జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి అన్నారు. శుక్రవారం నిర్వహించిన సమావేశంలో జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం ఎల్లప్పుడూ పేదల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందన్నారు. జీఎస్టీ దగ్గింపు నిర్ణయం ప్రతి పేద, మధ్యతరగతి కుటుంటానికి నేరుగా లాభం చేకూరుతుందన్నారు . పండుగల సమయంలో పేద కుటుంబాలకు ఇది నిజమైన బహుమతి అన్నారు. కాంగ్రెస్ పాలనలో పెరిగిన ధరలు, పెరిగిన పన్నుల భారం వల్ల ఇబ్బందులు పడుతున్న సామాన్య ప్రజలకు మోదీ గారి జీఎస్టీ సంస్కరణలు ఊరట కలిగిస్తున్నాయన్నారు. ఈ సమావేశంలో పట్టణ అధ్యక్షుడు దుమాల శ్రీకాంత్, శీలం రాజు, లక్షి ్మ నాయకులు తదితరులు పాల్గొన్నారు



## చందుర్తిలో కుంకుమ పూజ



చందుర్తి సెప్టెంబర్ 5 ప్రభాతవార్త:

చందుర్తి మండల కేంద్రంలో లయన్స్ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో నెలకొల్పిన వినాయక మండపం వద్ద శుక్రవారం కుంకుమ పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. కుంకుమ పూజలో పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు, ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు, పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.

## ప్రధాని మోదీ కృషితోనే జీఎస్టీ తగ్గింపు

**-బిజెపి మండల అధ్యక్షులు మొకిలే విజేందర్**

చందుర్తి సెప్టెంబర్ 4 ప్రభాతవార్త:



ప్రధాని నరేంద్ర మోడీ కృషితోనే భారీగా జీఎస్టీ తగ్గిందని బిజెపి చందుర్తి మండల అధ్యక్షులు మొకిలే విజేందర్ అన్నారు, చందుర్తి మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు, ఈ సందర్భంగా మొకిలే విజేందర్ మాట్లాడుతూ పేద, మధ్యతరగతి ప్రజలకు. రైతులకు, మహిళలకు, యువతకు దేశంలోని అనేక వర్గాల వారికి తక్కువ ధరకు నిత్యవసర సరుకులు అందించాలని ఉద్దేశంతో జిఎస్టిని తగ్గించి భారత దేశ చరిత్రలో అతిపెద్ద పన్ను సంస్కరణలు తెచ్చిన ప్రధాని నరేంద్ర మోడీ, ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ కు కృతజ్ఞతలు తెలిపారు, ఈ సందర్భంగా ప్రధాని మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు, ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పొంచేటి రాకేష్ బద్దం తిరుమల్ రెడ్డి, కొక్కుల నరేష్, మొత్కపల్లి రాజశేఖర్, మహేందర్ రెడ్డి, చిర్రం తిరుపతి, సిరికొండ, తిరుపతి, మేడి శెట్టి శ్రీహరి, బందెల వెంకటేష్, అంబాల శ్రీకాంత్, బోరుగాయ తిరుపతి, నేతికుంట బాలు, రాజు, గంగరాజాం, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

## పాముకాటుతో బాలిక మృతి

చొప్పదండి ప్రభాతవార్త:



మండల పరిధిలోని వెదురుగట్ట గ్రామానికి చెందిన బాలిక పాముకాటుతో మృతి చెందినట్లు ఎస్సై నరేష్ రెడ్డి తెలిపారు వివరాల్లోకి వెళితే..వెదురుగట్ట గ్రామానికి చెందిన గర్వంద రవీందర్ చిన్న కుమార్తె గర్వాంద దీప్తిక , వయస్సు 12 సంవత్సరాలు శుక్రవారం విష సర్పం కాటు వేయగా మృతి చెందింది బాలిక చొప్పదండి పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో ఏడవ తరగతి చదువుతుంది, ఉదయం 11:40 ప్రాంతంలో తన తండ్రి నడుపుతున్న కిరణ షాప్ లో ఉన్న చిన్న కూతురు గర్వంద దీపికను ఒక విష సర్పం ఆమె కుడి కాలి మడిమ పై కాటు వేయగా పక్కనే ఉన్న పెద్ద కూతురు దర్శిక చూసి కేకలు వేసుకుంటూ ఎదురింట్లో ఉన్న రవీందర్ తమ్ముడు గర్వంద సంతోష్ కు తెలుపగా వెంటనే సంతోష్ వచ్చి చూసి తన ఆటోలో నగునూరులోని ప్రతిమ హాస్పిటల్‌కు తరలించగా చికిత్స పొందుతూ మధ్యాహ్నం 3 :30 గంటల ప్రాంతంలో చికిత్స పొందుతూ చందు తన తండ్రి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## ఇరువర్గాలు దాడి,కేసు నమోదు

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త:

తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని ఇందిరానగర్ లో ఉన్న వినాయక మండపమును పోతుగంటి కరుణాకర్ అనే వ్యక్తి అతివేగంగా నడిపి ఢీకొన్న ఘటనలో బాలసాని శ్రీలత అనే మహిళ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కర్ణాకర్ తో పాటు మరి కొంతమంది పై కేసు నమోదు చేశారు. వివరాల్లోకి వెళితే పోతుగంటి కరుణాకర్ తన కారును అతివేగంగా నడపగ వినాయక మండపం దెబ్బతినగా బాలసాని శ్రీలత అనే మహిళ తన భర్త శ్యామ్ కు చెప్పగా కరుణాకర్‌కు ఫోన్ చేసి సంఘటన గురించి అడిగాడు. దీంతో కోపద్రికుడైన నిందితుడు కరుణాకర్, సూర హరీష్, మంజల నర్సింహలతో కలిసి ఇందిరానగర్ కు వచ్చి మద్యం మత్తులో ఆ మహిళ భర్తతో గొడవపడి, దుర్భాషలాడి, బెదిరించారు. సూర హరీష్, మంగళ నర్సింహ, మంగళ ప్రసాద్, దండుగుల రామకృష్ణ, గుంజె రంగయ్య, జలపతి చింటు, జలపతి కుమార్ అనే వ్యక్తులు రాత్రి 12 గంటలకు ఇందిరానగర్ కు వచ్చి, ఫిర్యాదుదారుడి ఇంట్లోకి చొరబడి మహిళ భర్తతో గొడవ పడి ఇంట్లోకి అక్రమంగా ప్రవేశించి ఇంటి తలుపులు పగలగొట్టి చంపుతామని బెదిరించారు. ఈ ఘటనపై పోలీసులు దర్యాప్తు చేసి కేసు నమోదు చేశారు.

## చైతన్య యూత్ ఆధ్వర్యంలో అన్నప్రసాద కార్యక్రమం



తంగళ్ళపల్లి, ప్రభాతవార్త:

తంగళ్ళపల్లి మండలం మండేపల్లి గ్రామంలో చైతన్య యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కాంగ్రెస్ పిషరీస్ ప్రధాన కార్యదర్శి చెన్నమనేని ప్రశాంత్ హాజరయ్యారు. గణనాధునికి పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. చైతన్య యూత్ సభ్యులు గ్రామంలోని చేస్తున్నటువంటి సేవా కార్యక్రమాలు అభినందించారు. గ్రామంలోని చైతన్య యూత్ కి ఎల్లవేళలా అండగా ఉంటానని తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు అసాని మహి పాల్ రెడ్డి, బి ఆర్ఎస్ నాయకులు రాగిపల్లి కృష్ణారెడ్డి, లు చైతన్య యూత్ అధ్యక్షులు బూర వంశి కృష్ణ, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రైతు సాయుధ పోరాట ఉత్సవాలను జయప్రదం చేయండి

**సిపిఐ జాతీయ నేత మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి**

**కోరుట్ల, ప్రభాతవార్త :** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను ఈనెల 11 నుండి 11 వరకు గ్రామ మండల జిల్లా కేంద్రాలను వీర్రాజుండాలు ఎగురవేసి చరిత్రను ప్రజలకు వివరించాలని సిపిఐ జాతీయ నేత మాజీ ఎమ్మెల్యే చాడా వెంకటరెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. సి. ప్రభాకర్ భవన్లో శుక్రవారం రోజున భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జగిత్యాల జిల్లా కార్యవర్గ కౌన్సిల్ సమావేశం ములుగురి హనుమంతు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ స్వాతంత్రం రాకముందే సిపిఐ పార్టీ ఏర్పడి 100 సంవత్సరాలు పూర్తి చేసుకుంటుంది అన్నారు 77వ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాలలో నాటి ఉమ్మడి కరీంనగర్ జిల్లా పార్లమెంటు సభ్యుడు బద్దం ఎల్లారెడ్డి, రావి నారాయణరెడ్డి, మగ్గం మోహినుద్దీన్, ఆరుట్ల కమల రామచంద్రారెడ్డి, బొమ్మగాని ధర్మ బిక్షం రాజ్, బహుదూర్ గౌడ్, అమరులైన యోధులు దొడ్డి కొమరయ్య అనభేరి ప్రభాకర్ సోయాబుల్లాఖాన్ షేక్ బందగి చాకలి ఐలమ్మ హీరోచిత భూమికోసం భుక్తి కోసం వ్యక్తి సాగర విముక్తి కోసం జరిగిన తెలంగాణ సాయుధ పోరాటంలో 4500 మంది అమరులయ్యారని 10 లక్షల పేదలకు పంచబడిందని 3000 రజాకార్ల పాలన నుండి గ్రామాలకు విముక్తి పొందాయని వివరించారు. 1948 సెప్టెంబర్ 17న నిజాం నవాబ్ హైదరాబాద్ సంస్థానం తెలంగాణలో విలీనం అయిందని ఈ చరిత్ర ప్రజలకు వివరించాలని అన్నారు. బిజెపి ప్రభుత్వం



ఈ పోరాటంలో చరిత్రను హిందూ ముస్లిం గా వక్రీకరిస్తుందని విమర్శించారు. ప్రభుత్వమే అధికారికంగా కార్యక్రమం నిర్వహించాలని తెలంగాణ పాఠ్య పుస్తకాలలో చేర్చాలని తదుపరి స్థానిక సంస్థల ఎన్నికలలో సర్పంచులుగా ఎంపీటీసీలుగా పోటీ చేయుటకు సిద్ధం కావాలన్నారు. ముందుగా సిపిఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి పార్లమెంటు సభ్యుడు సురవరం సుధాకర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి చెన్న విశ్వనాథం, సహాయ కార్యదర్శి ఎరుగు రాల భూమేశ్వర్, మాజీ జిల్లా కార్యదర్శి వెన్న సురేష్, ఎర్రదండి భూమయ్య, జిల్లా నేతలు సుతారి రాములు, మహమ్మద్ మోలానా, ఎండి ముక్రం, మహమ్మద్ ఉస్మాన్, కొక్కుల శాంత, అన్నం రాదా, మాడిశెట్టి కిరణ్, కొండ రాజయ్య, సనిగారపు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు




## ఈశ్వరియ బ్రహ్మకుమారిస్ ఆత్మీయ సమ్మేళనం

**కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :**




ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకుని బ్రహ్మ కుమారీస్ మండలం లోని కల్లూరు గ్రామ శివారులో గల సేవాకేంద్రం విశ్వ కళ్యాణి భవనములో ఆత్మీయ సమ్మేళనం, సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా హైదరాబాద్ నుండి విచ్చేసిన బికె అంజలి ఉత్తమ ప్రపంచ స్థాపనలో అధ్యాపకుల పాత్ర చాలా గొప్పదని టీచర్స్ ని అభినందించారు. తన చిన్ననాటి టీచర్స్ ని గుర్తు చేసుకుని తనను ఇంత గొప్పగా తీర్చిదిద్దడంలో తన చిన్ననాటి అధ్యాపకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత అయిన వై. శ్రీదేవి, ఎ. రవి, టీ. సదాశివ్ లు, కోరుట్ల నలువైపులా ఉన్న ప్రభుత్వ ఉపాధ్యాయులు, ఈశ్వరీయ విద్యార్థులు పాల్గొన్నారు...

## గణనాథునికి 108 ప్రసాదాలు నైవేద్యం

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :**



కోరుట్ల పట్టణంలోని ఆదర్శనగర్ లో గల శ్రీఅష్టలక్షి సహిత శ్రీ లక్షీ నారాయణ స్వామి ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద గణనాథునికి 108 ప్రసాదాలు నైవేద్యంగా సమర్పించారు. ఈ సందర్భంగా ఆదర్శనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ముత్యాల గంగాధర్ మాట్లాడుతూ ప్రతి ఏడాది లాగానే ఈ ఏడు కూడా వినాయక నవరాత్రోత్సవాలు వైభవంగా నిర్వహిస్తున్నామని అన్నారు. ఇందులో భాగంగా గురువారం రాత్రి 108 ప్రసాదా లు వినాయకునికి నైవేద్యంగా సమర్పించారు. ఆదర్శనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు బూరుగు రామస్వామి గౌడ్, అధ్యక్షులు ముత్యాల గంగాధర్, ప్రధాన కార్యదర్శి ఉప్పులూటి రాఘవులు, ఉపాధ్యక్షులు వడాల వెంకటేశ్వరరావు, కోశాధికారి చెన్న శ్రీనివాస్, సహాయ కార్యదర్శి చింతకుంట రాకేష్, ప్రచార కార్యదర్శి నీలకంఠ శ్రీనివాసరాజు, గౌరవ సలహాదారు రేగుల మోహన్, రాజోలి భూమయ్య, తోదూరి సతీష్ గౌడ్, చౌదారపు రాంప్రసాద్, ఆడెపు కిరణ్ కుమార్, అక్కెనపల్లి వెంకటరమణ, కార్యవర్గ సభ్యులు ఇల్లెందుల వెంకట్ రాములు, జక్కుల లక్షీ నర్సయ్య, రాసూరి వేణుగోవింగ శ్రీధర్, రాపెల్లి ప్రవీణ్, నల్ల శివ, నునుగొండ రవి, ఆడిటర్స్ సిరిపురం వెంకటేష్, కోటగిరి మహేష్, ఆదర్శనగర్ కాలనీ వాసులు, యువకులు, మహిళలు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## జిడికె 11వ గనిలో కొమురయ్య వర్ధంతి

**గోదావరిఖని, ప్రభాతవార్త.**

సింగరేణి ఆర్జీ 1లోని జిడికె 11వ గనిలో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మనుబోతుల కొమురయ్య 29వ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా కొమురయ్య చిత్ర పటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. సింగరేణిలో పెన్షన్ ప్రదాత మహానేత కొమురయ్య అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ గోడిశల నరేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిఎం కమిటీ మెంబర్ సిద్ధమల రాజు, శంకరయ్య, ఫిట్ కమిటీ నాయకులు పొన్నం రంజిత్, కుక్కల శ్రీనివాస్, కత్తుల మల్లేష్, యాకయ్య, శంకర్, మందల కిరణ్, రమేష్, కిరణ్, రఘు, సురేష్, క్రాంతి తదితరులున్నారు.

## సమాజానికి గురువులే మార్గదర్శకులు

**ది ఆర్ట్ ఆఫ్ లివింగ్ టీచర్ పల్లపు బుద్ధుడు**

**చిట్యాల రూరల్, సెప్టెంబర్ 05, ప్రభాతవార్త :** సమాజానికి గురువులే మార్గదర్శకులు అని ది ఆర్ట్ ఆఫ్ లివింగ్ టీచర్ పల్లపు బుద్ధుడు పేర్కొన్నారు. భారత మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సంద ర్భంగా ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామంలోని ప్రభుత్వ బాలుర వసతి గృహంలో గురుపూజోత్సవం ఘనంగా నిర్వహించారు. అనంతరం భారతీయ ఆధ్యాత్మిక గురువు రవిశంకర్ గురూజీ చిత్రపటానికి పూజలు చేసి, విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాటా డుతూ విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దేది ఉపాధ్యాయ లేనని, గురువుల ఆశీర్వచనమే భవిష్యత్తుకు మార్గదర్శకం అవుతుందని పేర్కొన్నారు. బుద్ధుడిని శాలువాలతో ఘనంగా సన్మానించి ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ ప్రసాద్, చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కోనేటి యాదగిరి, యాదవ సంఘం అధ్యక్షులు బొద్దు శ్రీను యాదవ్, మాజీ వార్డు సభ్యులు ఎలిమినేటి హరిప్రసాద్ రెడ్డి, పాకాల దినేష్, ఆర్ట్ ఆఫ్ లివింగ్ వాలంటీర్లు బోయ స్వామి, మేడబోయిన శ్రీను యాదవ్, పల్లపు శివ, భరత్, నరేష్, మల్లేష్, సైదులు, లింగయ్యతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీ విఘ్నేశ్వర యూత్ అసోసియేషన్ నూతన కమిటి ఎన్నిక

**-- అధ్యక్షుడిగా భాషబోయిన రాజేందర్**



**కమలాపూర్, ప్రభాత వార్త:** శ్రీ విఘ్నేశ్వర యూత్ అసోసియేషన్ నూతన కమిటిని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ నూతన కమిటీలో అధ్యక్షుడిగా భాషబోయిన రాజేందర్, ఉపాధ్యక్షుడిగా బీరకుంట్ల రాకేష్, జనరల్ సెక్రటరీగా ఎం. శివకృష్ణం రాజు, క్యాషియర్ జక్కు సందీప్, కో ఆర్డినేటర్ నరిగె రాజు, ముఖ్య సలహాదారులుగా డాక్టర్ నరిగె రాజ్ కుమార్, బీరకుంట్ల రమేష్, భాషబోయిన ప్రశాంత్, పిల్లల రాజు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు రాజేందర్ మాట్లాడుతూ తనను అధ్యక్షుడిగా ఎన్నుకున్నందుకు కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు బీరకుంట్ల రాజు, జక్కు దిలీప్, నాగరాజ్, గణేష్, రాజ్ కుమార్, అంజి, సాయి, ప్రశాంత్, సుభాష్, రమేష్, రాజ్ కుమార్, శ్రీకాంత్, నాగరాజు రవి, రవి, రాజు, మామిడిశెట్టి రాజ్ కుమార్, శివ, రిత్విక్, నీరజ్, సురేష్, హరీష్, మురళి, సునీల్, రాజు పాల్గొన్నారు.

## ఘనంగా కాంగ్రెస్ పార్టీ వినాయకుని నిమజ్జనం

**కోరుట్ల, ప్రభాతవార్త :**





పట్టణంలోని భీమందుబ్బ ప్రాంతంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు తిరుమల గంగాధర్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయకుని శుక్రవారం ఘనంగా నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా వార్డులోని సుమారు 300 మంది మహిళలు వినాయకుని ముందు కోలలు, నృత్యాలు చేస్తూ ఘనంగా వినాయకునికి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా తిరుమల గంగాధర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వినాయకుని ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు చేస్తున్నామన్నారు. ఏడు సైతం వినాయకుడి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించామన్నారు. పట్టణంలో బిజెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయకుని ఘనంగా నిమజ్జనం చేశారు. శివాజీ ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో 108 భోగాలతో వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో వార్డు ప్రజలతోపాటు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు మహిళలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# అంకితభావంతో ఉపాధ్యాయులకు గుర్తింపు

-విద్యారంగం అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కృషి

-ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:





అంకితభావంతో విధులు నిర్వహించే ఉపాధ్యాయులకు గుర్తింపు ఉంటుందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవాన్ని జిల్లా సమీకృత కార్యాలయంలోని ఆడిటోరియంలో శుక్రవారం నిర్వహించగా, ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, అతిథులు హాజరయ్యారు. సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ విద్యారంగ అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం పక్కా ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్తుందని తెలిపారు. ఇందులో భాగంగా 11వేల టీచర్ పోస్టులు భర్తీ చేసిందని, ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించిందని, బదిలీలకు అవకాశం కల్పించిందని వివరించారు ఉపాధ్యాయ హక్కుల పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని పేర్కొన్నారు. అన్ని పాఠశాలల్లో వసతులు కల్పించేందుకు నిధులు మంజూరు చేస్తున్నదని తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో విద్యార్థులకు యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్ రాష్ట్ర ప్రభుత్వం నిర్మిస్తుందని వెల్లడించారు. ఏ టి సి సెంటర్లు మంజూరు చేసిందని దీంతో విద్యార్థులు యువతకు వివిధ రంగాల్లో నైపుణ్యత అది పుచ్చుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. మారుతున్న కాలానికి అణుగుణంగా ఉపాధ్యాయులు కూడా సాంకేతిక, నైపుణ్యతను అందిపుచ్చుకోవాలని, విద్యార్థులను తీర్చిదిద్దాలని సూచించారు . రాష్ట్రంలో జిల్లాను విద్యారంగంలో ఉన్న స్థానంలో నిలిపేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని పిలుపు ఇచ్చారు. ఉత్తమ అవార్డులు పొందిన టీచర్లను స్ఫూర్తిగా తీసుకొని మిగతా ఉపాధ్యాయులు కూడా విశేష కృషి చేసి అవార్డులు స్వీకరించాలని ఆకాంక్షించారు. ఉపాధ్యాయులకు సంబంధించిన అన్ని సమస్యలను పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. జాతీయ, రాష్ట్రస్థాయి అవార్డులకు ఎంపిక అవ్వాలిజిల్లాలోని టీచర్లు జాతీయ, రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు ఎంపిక అవ్వాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆకాంక్షించారు. ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా టీచర్లు అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవాన్ని ప్రభుత్వం నిర్వహిస్తుందని గుర్తు చేశారు. ఆయన సేవాగుణం, అంకితభావం, విలువలు, నైపుణ్యతను ఉపాధ్యాయులు అందరూ స్ఫూర్తిగా తీసుకొని ముందుకెళ్లాలని సూచించారు. రాధాకృష్ణన్ తనకు వచ్చే జీతంలో 75 శాతం పేద బడుగు బలహీన వర్గాలు ప్రజలకు అందించే వారిని గుర్తు చేశారు. హెల్ప్ ఏజ్ ఇండియా సంస్థ ద్వారా సేవా కార్యక్రమాలు కొనసాగించారని, బ్రిటిష్ ఇండియా లో నైట్ హుడ్ అవార్డు స్వీకరించారని గుర్తు చేశారు.భారతీయ సాంప్రదాయాలు, సంస్కృతి, విద్యావిధానం గొప్పదని తన రచనల్లో వివరించారని పేర్కొన్నారు. రాధాకృష్ణన్ భారత ఉపరాష్ట్రపతిగా సేవలందించారని గుర్తు చేశారు. ఆయన సేవా గుణం, ఉపాధ్యాయ వృత్తిలో అందించిన విలువైన సేవలు ఆయనను ఇప్పటికీ నిలిచిపోయేలా చేశాయని పేర్కొన్నారు. ఉపాధ్యాయులకు బదిలీలు సహజమని గుర్తు చేశారు. ఎక్కడ ఉన్నా కూడా పాఠశాల, విద్యార్థుల అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. విద్యార్థులకు సులభమైన రీతిలో పాఠాలు బోధించాలని తెలిపారు. విలువలు, క్రమశిక్షణ పాటిస్తూ విద్యార్థులకు ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. పదో తరగతి ఫలితాల్లో మన జిల్లా రాష్ట్రస్థాయిలో ఐదో స్థానంలో నిలిచిందని, జిల్లా ప్రథమ స్థానంలో నిలిచేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు . ఉపాధ్యాయులందరూ అంకితభావంతో సేవలందిం చాలని సూచించారు. ప్రభుత్వ విద్యా సంస్థలపై విద్యార్థులు, తల్లిదండ్రులకు నమ్మకం కలిగించేలా బోధించాలని, విద్యార్థులను తీర్చిదిద్దాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, సిరిసిల్ల, వేములవాడ మార్కెట్ కమిటీ చైర్పర్సన్లు స్వరూప , రాజు, డీఈవో వినోద్ కుమార్, జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం తదితరులు పాల్గొన్నారు

## ప్రశాంతంగా గణేష్ నిమజ్జనం

ఇల్లంతకుంట,ప్రభాతవార్త:



మండలములోని ఆయా గ్రామాల్లో శుక్రవారం గణ నాతుని నిమజ్జనాలు ప్రశాంతంగా జరిగాయి. నిర్వాహకులు నవరా త్రులు గణపయ్యకు ప్రత్యేక పూజలు నిర్వహిం చారు.మండ పాల వద్ద నిర్వాహకులు ప్రతి రోజు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఎలాంటి అవాం ఛనీయ సంఘ టనలు జరుగ కుండా పోలీస్ సిబ్బంది చర్యలు చేపట్టారు.

## జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా



## బీర్ పూర్ మండల ప్రభుత్వ ఉపాధ్యాయులు

బీర్ పూర్ ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం లోనే ప్రభుత్వ పాఠశాల నుండి ముగ్గురు ఉపాధ్యాయులు జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైనారు. ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారిలో కందెనా కుంట గ్రామంలోని ఎంపీపీఎస్ పాఠశాల ఉపాధ్యాయులు చుక్క కిరణ్ కుమార్ ఎస్ జి టి , తుంగూరు జిల్లా పరిషత్ హై స్కూల్ నుండి సిహెచ్ లక్ష్మణ్ పిడి మాస్టర్, జిల్లా పరిషత్ హై స్కూల్, నర్సింహుల పల్లె నుండి ఏ భీమరాజు ఎస్ఏ బాయాలజీ ఉపాధ్యాయులు జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైనారు. జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయులు గా ఎంపికైన వారు 7 వ తేదీన అవార్డు స్వీకరించడానికి జిల్లా స్థాయిలో హాజరుకావాలని ఆదేశాలు జారీ చేసినట్టు మండల విద్యాశాఖ అధికారి నాగభూషణం తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారికి మండలంలోని ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యాశాఖ అధికారి నాగభూషణం శుభాకాంక్షలు తెలిపి అభినందించారు.

## మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలకు శుభాకాంక్షలు

మండల విద్యాధికారి సిరుప నాగభూషణం

బీర్పూర్ ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలం నుండి 15 మంది ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులను మండల స్థాయి ఉపాధ్యాయులుగా ఎంపిక చేసినట్టు మండల విద్యాశాఖ అధికారి నాగభూషణం తెలిపారు మండలంలో ఆయా పాఠశాలల నుండి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారు 1) ఏ.ఉస్కూల్ అసిస్టెంట్ జడ్పీహెచ్ఎస్ తుంగూరు, 2) కే. లక్ష్మీ నరసయ్య పిఎం శ్రీ జడ్పీహెచ్ఎస్ బీర్పూర్, 3)బి.నరేష్ స్కూల్ అసిస్టెంట్ జడ్పీహెచ్ఎస్ నర్సింహులపల్లి 4)ఎస్ అనురాధ స్కూల్ అసిస్టెంట్ జడ్పీహెచ్ఎస్ కోల్వాయ్ 5)ఎం.మోనిక స్కూల్ అసిస్టెంట్ జడ్పిహెచ్ఎస్ కోల్వాయ్6) ఎం.హేమలత ఎల్ ఎఫ్ ఎల్ హెచ్ ఎం పి పి ఎస్ తుంగూరు 7)ఎస్.మంజుల ధరణి ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ పి.ఎం.శ్రీ జడ్.పి. హెచ్.ఎస్ బీర్పూర్ 8)ఎస్. శ్రీనివాస్ ఎస్ జి టి ఎమ్ పి పి ఎస్ కందనకుం9)కే.ప్రకాష్ ఎస్ జి టి ఎంపియుపిఎస్ తాళ్ల ధర్మారం 10)ఎం.నాగరాణి ఎస్ జి టి జడ్పిహెచ్ఎస్ నర్సింహులపల్లి 11)వి.అనిల్ ఎస్ జి టి ఎంపీపీఎస్ రంగసాగర్ 12)బి స్వరూప ఎస్ జి టి పీఎంశ్రీ ఎంపీపీ ఎస్ బీర్పూర్13) బి రజిత ఎస్ జి టి ఎంపీపీఎస్ తుంగూర్14) కె సిరి చందన ఎస్ జి టి ఎంపీపీఎస్ జి పి బీర్పూర్ 15)కే శిరీష ఎస్ జి టి ఎంపీపీఎస్ ఇంద్ర నగర్ కాలనీ నర్సింహులపల్లి పాఠశాలల నుండి ఉత్తమ ఉపాధ్యాయులు గా ఎంపికైనారు. మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలందరికీ బీర్పూర్ మండల విద్యా వనరుల కేంద్రం తరఫున శుభాకాంక్షలు తెలుపుతున్నట్టు మండల విద్యాధికారి సిరుప నాగభూషణం పత్రిక ప్రకటన ద్వారా తెలియజేశారు.

## మంగపేట మండలంలోని వినాయక నిమజ్జనం

మంగపేట సెప్టెంబర్5, ప్రభాతవార్త:

మంగపేట మండలంలోని గ్రామాల్లో వినాయక నిమజ్జనం వేడుకలు ఘనంగా ముగిశా యి ఎస్ ఐ టీ వీ ఆర్ సూరి, ఆధ్వర్యంలో పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు .

## శోభాయమానంగా గణేష్ నిమజ్జనం

రుద్రంగి ప్రభాతవార్త:



రుద్రంగిలో గణేష్ నవరాత్రోత్స వాల్లో భాగంగా తొమ్మిది రోజుల పాటు ప్రత్యేక పూజలు అందుకున్న గణ నాథుడికి భక్తులు భక్తి శ్రద్ధలతో వీడ్కోలు పలికారు.గణేష్ నిమజ్జనం శుక్ర వారం రాత్రి ఘనంగా జరిగింది, నవరాత్రి ఉత్స వాలలో పురస్కరించుకొని ప్రతిరోజు విఘ్నేశ్వరుడికి పూజలు నిర్వహించి గణేషుడిని ట్రాక్టర్ లో డిజె సౌండ్స్, డప్పు చప్పుల మధ్య గ్రామాల్లో ఊరేగించారు, ఈ సందర్భంగా విఘ్నేశ్వరుడికి మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికి టెంకాయలు కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు, బొజ్జగణపయ్యను పూలు, విద్యుత్ దీపాలతో అందంగా అలంకరించిన వాహనాల్లో డప్పుచప్పుళ్లు, కోలాటాల మధ్యగ్రామంలోని పురవీధుల గుండా ఊరేగించి, అనంతరం సమీపంలోని ఎల్లయ్యకుంట, అచ్చయకుంట చెరువులలో నిమజ్జనం చేశారు. వివిధ వినాయకమండపాల వద్ద లడ్డూ, ప్రసాదాలకు వేలం పాట నిర్వహించగా భక్తులు పోటీపడి లడ్డూ, ప్రసాదాలను దక్కించుకున్నారు. గణేష్ శోభాయాత్రకు మహిళలు మంగళహారతులతో నీరాజనం పలికారు. నిమజ్జన కార్యక్రమంతో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

## ప్రధాని మోదీ చిత్రపటానికి పాలాభిషేకం

గంభీరావుపేట, ప్రభాతవార్త:



దేశవ్యాప్తంగా జీఎస్టీ తగ్గించి సామాన్యులకు సుగమం చేయడాన్ని హర్షిస్తూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చిత్రపటానికి శుక్రవారం పాలాభిషేకం నిర్వహించారు. మండల బిజెపి అధ్యక్షుడు కోడె రమేష్ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ కు కృతజ్ఞతలు తెలిపారు. కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం నిత్యవసర వస్తువులపై జీఎస్టీ తగ్గిస్తూ ప్రతిపాదించిన సంస్కరణలు జీఎస్టీ కౌన్సిల్ ఏకాభిప్రాయానికి రావడం హర్షణీయమన్నారు. సామాన్య ప్రజలకు మెరుగైన జీవన సౌకర్యాలను కల్పించడంతోపాటు రైతులు, ఎంఎస్ఎంఈలు, మధ్యతరగతి, మహిళలు మరియు యువతకు లాభం కలిగించేలా అన్ని వర్గాల ప్రజలకు ఈ సంస్కరణలు దోహదపడ తాయని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి దేవసాని కృష్ణ, మండల ప్రధాన కార్యదర్శి మల్లేష్ యాదవ్, సీనియర్ నాయకులు రాజు గౌడ్, దేవేందర్ గౌడ్, డాక్టర్ సత్యనారాయణ, శ్రీనివాస్, మోహన్, నర్సింలు, నాగరాజు గౌడ్, మహిళా మోర్చా అధ్యక్షురాలు జమున, చంద్రం యాదవ్ లతోపాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# జిఎస్టీ తగ్గింపు పట్ల ప్రధాని మోదీ చిత్రపటానికి పాలాభిషేకం





**మెట్ పల్లి,ప్రభాతవార్త:**

భారతదేశ ప్రజలకు లబ్ది చేకూర్చే పలు నిత్యావసర వస్తువుల ధరలపై జిఎస్టీ తగ్గించడం పప్రధాని నరేంద్ర మోదీ చిత్రపటానికి పట్టణంలోని శాస్త్రి చౌరస్తాలో శుక్రవారం బీజేపీ నాయకులు పాలాభిషేకం నిర్వహించారు. కార్యక్రమాన్ని బీజేపీ పట్టణ అధ్యక్షులు బొడ్ల రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించగా..కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు రాచకొండ యాదగిరి బాబు హాజరై మాట్లాడుతూ.. రాష్ట్ర బిజెపి అధ్యక్షులు ఎన్.రామచంద్ర రావు పిలుపుమేరకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగిందన్నారు.ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో భారత సర్కారు పేద,మధ్యతరగతి ప్రజల శ్రేయస్సు కోసం జీఎస్టీ తగ్గించడం జరిగిందని,ఇట్టి తగ్గింపు వల్ల పేద మధ్య తరగతి ప్రజలకు ఎంతో మేలు జరగనుందని,ప్రతి కుటుంబంలో రోజు వాడే నిత్యవసర వస్తువులతో పాటు విద్యార్థిని,విద్యార్థులు నోట్ బుక్స్ నుంచి మొదలుకొని వ్యవసాయదారులకు,ఆటోమొబైల్ రంగానికి ఇలా అన్నింటిలో ముఖ్యంగా ఇన్సూరెన్స్ రంగం పైన జిఎస్టి ని తగ్గిస్తూ,ఆరోగ్యం విషయంలో ప్రజలకవసరమయ్యే 33 రకాల మందులపైన 0 జిఎస్టి ని విధిస్తూ కేంద్ర సర్కార్ మోడీ తీసుకున్న సంచలన నిర్ణయంతో భారతదేశ ప్రజలంతా ఆనందోత్సాహాలతో సంబరాలు జరుపుకుంటున్నారని అన్నారు. భవిష్యత్తులో దేశ ప్రజల మేలును కోరుకుంటున్నది భారతీయ జనతా పార్టీ ఒక్కటేనని తెలిపారు.ఈకార్యక్రమంలో బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ చెట్లపెల్లి సుఖేందర్ గౌడ్,రాష్ట్ర స్టేట్ కౌన్సిల్ మెంబర్ ఏలేటి నరేందర్ రెడ్డి, పార్లమెంట్ కో కన్వీనర్ గుంటుక సదాశివ్,బిజెపి సీనియర్ నాయకులు ఇల్లెందుల శ్రీనివాస్, కొల్లెపు శ్రీనివాస్,బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దొనికెల నవీన్,బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శులు సుంకేట విజయ్, కుడుకల రఘు,పన్నాల రాఘవరెడ్డి, డాక్టర్ వెంకట్ రెడ్డి ,ఉపాధ్యక్షులు మద్దెల లావణ్య,తొగిటి రమేష్,జెట్టి రూపేష్,కటకం వేణుగోపాల్, బొడ్ల ఆనంద్, కాదాసు శ్రీనివాస్,అరిగెల రాకేష్, తప్పెట రజిని,కొయ్యల లక్ష్మణ్ ,మొగిలిపాక రాజయ్య, తల్లోజి భాస్కర్,పాంపట్టి ఆనంద్,కోయల్కార్ లింగేశ్వర, మోర్తాడ్ దేవర్నాజ,అంబల జగన్,భోగ దత్తు,బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి బొడ్ల నరేష్, బీజేవైఎం జిల్లా కార్యవర్గ సభ్యులు గోపవేని రమేష్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

**మండలంలో..**

భారతదేశంలోని పేద,సామాన్య, మధ్యతరగతి ప్రజలకు లబ్ధి చేకూర్చే నిత్యవసర వస్తువులపై, వ్యవసాయ రంగానికి సంబంధించిన పనిముట్లపై, పరికరాలపై,ఆరోగ్యానికి సంబంధించి హెల్త్ ఇన్సూరెన్స్ పై, విద్యార్థిని విద్యార్థులకు సంబంధించిన స్టేషనరీ పై వస్తు సేవల పన్ను తగ్గింపు పట్ల హర్షం వ్యక్తం చేస్తూ,ప్రధాని మోదీ చిత్రపటానికి మండలం లోని జగ్గసాగార్ గ్రామంలో బిజెపి నాయకులు శుక్రవారం పాలభిషేకం చేశారు.ఈసందర్భంగా బిజెపి మండల అధ్యక్షులు కొమ్ముల రాజుపాల్ రెడ్డి మాట్లాడుతూ..ప్రధాని నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో బీజేపీ ప్రభుత్వం అనుక్షణం దేశంలోని పేద ప్రజల సంక్షేమానికి కృషి చేస్తుందని తెలిపారు. ఈకార్యక్రమంలో బిజెపి నాయకులు భోగ గంగాధర్,కొట్టాల శ్రీనివాస్,పూసాల సంపత్,ఏసాల ప్రశాంత్,పూసాల శ్రీనివాస్,బుద్ధి లింగం,పుప్పాలరాజేందర్,గొర్రె జ్యోతి, నేరెళ్ల జలపతి,ఏనుగు శోభన్, తదితరులు పాల్గొన్నారు.

**మల్లాపూర్ లో..**

కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ భారీగా తగ్గించిన సందర్భంగా శుక్రవారం రోజున మల్లాపూర్ మండలం మొగిలిపేట్ గ్రామంలో భారత ప్రధాని నరేంద్ర మోదీ ,కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్, ఇందుర్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ చిత్రపటాలకు పాలాభిషేకం చేసారు. ఈసందర్భంగా బిజెపి మండల అధ్యక్షులు గోపిడి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ భారత దేశ ప్రజలందరికీ ఏదైతే కేంద్ర పరిధిలో ఉన్న జిఎస్టి బారాన్ని భారీగా తగ్గించారని పేర్కొన్నారు.ముఖ్యంగా రైతులకు ఉపయోగపడే వ్యవసాయం పరికరాల పైన విద్యార్థులకు ఉపయోగపడే స్టడీ మెటీరియల్ పైన అవసరమైన బీమా వ్యవస్థల పైన ఆరోగ్యానికి ఉపయోగపడే ఔషధాల పైన ప్రతిరోజు ఉపయోగించి నిత్య అవసరాల వస్తువుల పైన మధ్యతరగతి ప్రజలు రోజు ఉపయోగించి ఎన్నో ప్రజా అవసరాలకు భారం తగ్గించేలా పేద మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక ఉపశమనాన్ని కలుగజేసారన్నారు. కార్యక్రమంలో జగిత్యాల జిల్లా ఉపాధ్యక్షురాలు ఎర్ర లక్షి ్మ, బిజెపి మండల ఉపాధ్యక్షులు లవంగ శివ, బిజెపి నాయకులు బండి స్వామి గ్రామ శాఖ అధ్యక్షుడు శివరాత్రి వెంకటేశ్, ఉపాధ్యక్షులు ధర్మరాజ్ బీజేపీ నాయకులు కానుగంటి గంగారెడ్డి 71 బూత్ అధ్యక్షుడు బంటు మారుతి బొర్రి భీమన్న, వంగ శ్రీనివాస్, పుల్ల హరీష్, న్యాంతబాద్ రాజకుమార్ ,వనతడుపుల రామాచారి, రానవేణి లింబాద్రి, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

**మెట్‌పల్లి అర్బన్, ప్రభాతవార్త :**

ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం వేడుకలు నిర్వహించి ఉపాధ్యాయులను శాలువాలతో ఘనంగా సన్మానించిన కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు జెట్టి లింగం. పట్టణంలోని ప్రభుత్వ హైస్కూల్లో శుక్రవారం ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ 1962 నుండి 1967 వరకు భారతదేశానికి రెండవ రాష్ట్రపతిగా పనిచేసిన భారతీయ రాజకీయవేత్త, తత్వవేత్త, రాజనీతిజ్ఞుడు. 1949లో భారతదేశంలో ఉన్నత విద్యాసంస్కరణలు ప్రవేశపెట్టాలన్న లక్ష ్యంతో ప్రభుత్వం ఒక కమిటి నియమించింది. దానికి అధ్యక్షుడు రాధాకృష్ణన్ నియమితుడైనాడు.అప్పటి భారత రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్ చేతుల మీదుగా భారతరత్న పురస్కారాన్ని అందుకుంటున్న సర్వేపల్లి రాధాకృష్ణ పలు యూనివర్సిటీలకు వైస్ ఛాన్సిలర్ గా పని చేశారు. ప్రపంచ ప్రఖ్యాత విశ్వవిద్యాలయాలయిన ఆక్స్‌ఫర్డు, కేంబ్రిడ్జి, మొదలయిన వాటి నుండి వందకు పైగా గౌరవ పురస్కారాలు, డాక్టరేటులు సంపాదించాడు.రాధాకృష్ణన్ ఉపాధ్యాయులు దేశంలో అత్యుత్తమ ఆలోచన గలవారు అని విశ్వసించేవారు.ఉపాధ్యాయ వృత్తికి అతను తెచ్చిన గుర్తింపు,



గౌరవానికిగాను 1962 నుండి, భారతదేశంలో ప్రతీ సంవత్సరం అతని పుట్టినరోజు సెప్టెంబర్ 5న ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకుంటారు అని పేర్కొన్నారు. ఈ సన్మాన కార్యక్రమంలో మండల అధ్యక్షులు తిప్పిరెడ్డి అంజిరెడ్డి, సేవాలాల్ జిల్లా అధ్యక్షుడు నాయిని సురేష్ గౌడ్, మైనార్టీ అధ్యక్షులు ముఖీమ్, ఉపాధ్యాయులు ఆగమయ్య,మధు,లింగారెడ్డి, జగపతిబాబు, లక్ష్మీ నరసయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

వివేకనంద విద్యానగర్ కమ్యూనిటీస్ వెల్ఫేర్ అసోసియేషన్, జగిత్యాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జన్మదిన సందర్భంగా శుక్రవారం విద్యానగర్లో వివేకానంద విద్యానగర్ కమ్యూనిటీస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువులకు సన్మానం చేయడం జరిగినది. గురువులు నేటి సన్మాన గ్రహీతలు రవిరాజు, ఎం. వెంకట్రెడ్డి, నాగరాజు, గుర్రం సత్యనారాయణ, పిప్పరి స్వరూపారాణి, మామిడి శ్రీనివాస్, పల్లెర్ల వేణు, పుప్పాల రాజేష్, మనోహర్, కే రఘునందన్, ఏ చంద్రశేఖర్ లకుఅసోసియేషన్ అధ్యక్షులు సంజీవరావు, ప్రధాన కార్యదర్శి సదాచారి, కోశాధికారి సత్యనారాయణ, ఉపాధ్యక్షులు పరంధాములు, సలహాదారు నారాయణరెడ్డి, వెంకట్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ అనిల్ కుమార్, కార్యవర్గ సభ్యులు రాజశేఖర్, ,శ్రీనివాస్, జి అశోక్, వి రాజన్న, లక్ష్మణ్, బి.సత్యనారాయణ....వీరిని ఘనంగా సన్మానించారు. అన్ని వృత్తుల్లోకెల్లా ఉన్నతమైన వృత్తి ఉపాధ్యాయ వృత్తి అని, సమాజ నిర్మాతలు ఉపాధ్యాయులు అని అధ్యక్షులు ప్రసంగించారు.

# మెట్‌పల్లి వార్త



## ఘనంగా ప్రొఫెసర్ కోదండరాం జన్మదిన వేడుకలు



**మెట్‌పల్లి టౌన్ ప్రభాత వార్త:**

తెలంగాణ జన సమితి అధినేత ప్రొఫెసర్ కోదండరాం జన్మదిన వేడుకలు శుక్రవారం మెట్ పల్లి పట్టణం లో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా రాష్ట్ర రైతు విభాగం అధ్యక్షులు, కోరుట్ల నియోజకవర్గం ఇంచార్జి కంతి మోహన్ రెడ్డి కేక్ కట్ చేసారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, తెలంగాణ కోసం అహర్నిశలు శ్రమించిన కోదండరాం గారు, ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో టిజెయాస్ నాయకులు చింతకుంట శంకర్, పసునూరి శ్రీనివాస్, కంతి రమేష్, వన్నెల శశి, మ్యాన సతీష్, దగ్గుల రాజేశ్వర్, బర్ల బద్రి, పిప్పెర రాజేష్, తిప్పరపు లక్ష్మణ్, మార్గం సాయి తదితరులు పాల్గొన్నారు.

## నిమజ్జన ఏర్పాట్లు పరిశీలన



**మెట్‌పల్లి,ప్రభాతవార్త:**

పట్టణంలో వట్టివాగు వద్ద నేడు జరిగే వినాయక నిమజ్జనం ఏర్పాట్లను మెటుపల్లి సిఐ అనిల్ కుమార్,మున్సిపల్ కమిషనర్ మోహన్ తో కలిసి శుక్రవారం పరిశీలించారు.ఈసందర్భంగా వట్టి వాగులో పూడిక తీయటాన్ని,సీసీ కెమెరాలకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం కమిషనర్ మోహన్ మాట్లాడుతూ.. వట్టి వాగులో 20 ఫీట్ల లోతు మట్టిని తీయడం జరిగిందని,వట్టి వాగు చుట్టూ,గణేష్ నిమజ్జన శోభాయాత్ర జరిగే ప్రదేశాలలో 25 సీసీ కెమెరాలు ఏర్పాటు,లైటింగ్ అమర్చడం జరుగుతుందని తెలిపారు.సిఐ అనిల్ కుమార్ మాట్లాడుతూ గణేష్ నిమజ్జనం శోభాయాత్రను నిర్వాహకులు శాంతియుతంగా జరుపుకోవాలని సూచించారు.ఈకార్యక్రమంలో ఎస్ ఐ కిరణ్ కుమార్,డి ఈ నాగేశ్వరరావు,ఏఈ దీపక్, విద్యుత్ శాఖ డి ఈ మధుసూదన్,ఏఈ జక్కుల అమరేందర్ ముజీబ్,రాజశేఖర్,అనిల్,నిజాం, సృజన్,మనోజ్, పాల్గొన్నారు

## చందుర్తి మండలంలో ఘనంగా గణేష్ నిమజ్జనం

**చందుర్తి సెప్టెంబర్ 5 ప్రభాతవార్త:**

చందుర్తి మండలంలో గణేష్ నిమజ్జనం శుక్రవారం రాత్రి ఘనంగా జరిగింది, నవరాత్రి ఉత్సవాలలో పురస్కరించుకొని ప్రతిరోజు విగ్నేశ్వరుడికి పూజలు నిర్వహించి గణేషుడిని ట్రాక్టర్ లో డిజె సౌండ్స్, డప్పు చప్పుల మధ్య గ్రామాల్లో ఊరేగించారు, ఈ సందర్భంగా విగ్నేశ్వరుడికి మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికి టెంకాయలు కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు, మండలంలో గురువారం కొన్ని వినాయకులు నిమజ్జనం చేయగా శుక్రవారం మరికొన్ని నిమజ్జనం చేశారు, శనివారం కూడా నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు, గణేష్ నిమజ్జన కార్యక్రమంతో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.



# ఘనంగా జరిగిన ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

## - 50 మంది ఉపాధ్యాయులకు సన్మానం



**సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త:**

ప్రభుత్వ ఉన్నత పాఠశాల సిరిసిల్ల లో చదివి ఉపాధ్యాయ వృత్తిని స్వీకరించి ప్రస్తుతము ఉద్యోగంలో కొనసాగుతున్న మరియు ఉద్యోగ విరమణ పొందిన 50 మంది ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాఠశాల పూర్వ విద్యార్థి మరియు గ్రంథాలయ చైర్మన్ శ్రీ నాగుల సత్యనారాయణ గౌడ్, పాఠశాల పూర్వ విద్యార్థి ఎన్సిసి కమాండర్ గడ్డం నర్సయ్య, రిటైర్డ్ ఎన్సిసి ఆఫీసర్ మేజర్ మేకర్తి నారాయణ, మార్గం విశ్వనాథం సభాధ్యక్షులు పాఠశాల ప్రధానోపాధ్యాయులు డాక్టర్ చకినాల శ్రీనివాస్ లు కార్యక్రమంలో పాల్గొన్నారు ఈరోజు ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా పాఠశాలలో చదువుకొని ప్రస్తుతం ఉపాధ్యాయులుగా కొనసాగుతున్న మరియు రిటైర్డ్ అయిన 50 మంది ఉపాధ్యాయులను సన్మానించారు. అతిథులు మాట్లాడుతూ ప్రభుత్వ ఉన్నత పాఠశాల గత 80 సంవత్సరాల నుండి ఎంతోమంది విద్యార్థులకు చక్కని విద్యాబుద్ధులు నేర్పించి గొప్ప సేవలు చేయడమైనదని కొనియాడారు. ఈ పాఠశాల పట్టణ నడిబొడ్డులో ఉండడం వల్ల అందరికీ అందుబాటులో ఉండి మంచి సౌకర్యాలతో విద్యార్థులు మంచి విద్యను పొందుతున్నారని కొనియాడారు. పాఠశాలలో పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కంప్యూటర్ ల్యాబ్ , డిజిటల్ ప్రొజెక్టర్స్ , లైబ్రరీ సౌకర్యము సైన్స్ ల్యాబ్ వంటి సౌకర్యాలతో విద్యార్థులు చక్కగా విద్యను పొందుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు డాక్టర్ చకినాల శ్రీనివాస్ ఉపాధ్యాయులు బైరి రవీందర్ డేవిడ్ సన్ పూర్వ ఉపాధ్యాయులు గుడ్ల రవి వేముల ప్రతాప్ మరిపల్లి శ్రీనివాస్ ఎనగంటి సురేష్ మ్యాన ఆంజనేయులు మోర దామోదర్ బూర రమాదేవి రాజేశం నిరోషా దేవేందర్ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు

## ప్రధాని మోడీ చిత్రపటానికి పాలాభిషేకం

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:**

భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు దుమాల శ్రీకాంత్ ఆధ్వర్యంలో ప్రధాని మోదీ చిత్రపటానికి శుక్రవారం పాలాభిషేకం అంబేద్కర్ చౌరస్తాలో నిర్వహించారు. ఈ సందర్భంగా దుమాల శ్రీకాంత్ మాట్లాడుతూ దేశ ప్రజలపై ఉన్న భారం తగ్గించేందుకు, సామాన్యులు- మధ్యతరగతి- బీదవారికి ఉపశమనం కలిగించేందుకు ఇటీవల కేంద్ర ప్రభుత్వం తీసుకున్న జీఎస్టీ రేట్ల తగ్గింపు అనే చారిత్రక నిర్ణయం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. పేదలకు పరోక్ష లాభం కలుగుతుంది అన్నారు . మధ్యతరగతికి సేవింగ్స్ పెరిగి బడ్జెట్లో ఉపశమనం లభిస్తుందన్నారు. జిఎస్టి తగ్గింపు నిర్ణయం ప్రతి కుటుంబానికి ఆర్థిక భారం తగ్గించి జీవన ప్రమాణాలను



మెరుగుపరుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు మ్యాన రాంప్రసాద్, మున్సిపల్ మాజీ చైర్పర్సన్ ఆడెపు రవీందర్, బీజేపీ జిల్లా నాయకులు లక్ష్మి ౹, నవీన్ యాదవ్, పట్టణ ప్రధాన కార్యదర్శి మెరుగు శ్రీనివాస్, అధికార ప్రతినిధి చొప్పదండి శ్రీనివాస్, మోర రవి, మోర శ్రీహరి, దూడం సురేష్, శేఖర్, దేవరాజ్, నరసయ్య, బాగయ్య తదితరులు పాల్గొన్నారు.

# జీఎస్టీ తగ్గింపుపై ప్రధాని మోడీ చిత్రపటానికి పాలాభిషేకం

**తంగళ్ళపల్లి, ప్రభాతవార్త:**



బిజెపి కేంద్రం ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోడీ జీఎస్టీ తగ్గింపు చారిత్రాత్మక నిర్ణయం అని బిజెపి మండల అధ్యక్షుడు వెన్నమనేని శ్రీధర్ రావు, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు రాగుల రాజిరెడ్డి అన్నారు. ఈ మేరకు తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని మండేపల్లి చౌరస్తా లో మండల బిజెపి నేతలు ప్రధాని మోడీ చిత్రపటానికి పాలభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వస్తువు సేవల పన్ను జీఎస్టీ తగ్గింపు ప్రజల పై భారం తగ్గిస్తూ సులభ వ్యాపారం, సౌకర్యవంతమైన జీవితానికి దుహపడుతుందని అన్నారు. ఈ సంకల్ప నిర్ణయం వల్ల కోట్లాది కుటుంబాలకు లాభం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బిజేవైఎం జిల్లా అధ్యక్షులు రాగుల రాజిరెడ్డి, జిల్లా కౌన్సిల్ మెంబర్ కోలా ఆంజనేయులు, బిజెపి జిల్లా కోశాధికారి ఆసాని లింగారెడ్డి, జిల్లా మీడియా అధ్యక్షులు కాసిగంటి రాజు, మండల ప్రధాన కార్యదర్శ ఇటికల రాజు, ఉపాధ్యక్షులు రెడ్డిమల్ల ఆశీర్వాద్, బూత్ అధ్యక్షులు సామల బాల మల్లేశం, నేవూరు సురేష్ రెడ్డి, గోనపెల్లి శ్రీనివాస్, కర్ణ గణేష్, గుర్రం రంజిత్ గౌడ్, నాగుల శ్రీనివాస్, బొజ్జ అజయ్, జిందం సంతోష్, బండారి మల్లికార్జున్, బోలవేణి అనిల్, మేహర్ కృష్ణ, తడగొండ సురేష్, పోకల శ్రీనివాస్, మోర శ్రీనివాస్, పాండు పాల్గొన్నారు..

## రేషన్ దుకాణాల బంద్

**గంభీరావుపేట, ప్రభాతవార్త:**



కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన మేనిఫెస్టోను అమలుచేసి రేషన్ డీలర్లకు గౌరవ వేతనం కల్పించాలని కోరుతూ గంభీరావుపేట మండలంలోని రేషన్ దుకాణాలు శుక్రవారం బందు పాటించాయి. మండలంలో 29 రేషన్ దుకాణాలు ఉండగా రాష్ట్రవ్యాప్త పిలుపుమేరకు శాంతి యుతంగా ఒక్కరోజు బందులో పాల్గొన్నాయి. రేషన్ డీలర్లకు రావలసిన కమిషన్ ఐదు నెలలుగా రావడం లేదని అదేవిధంగా హమాలీలకు, అద్దె భవనానికి చేతి నుండి రేషన్ డీలర్లు కట్టవలసిన పరిస్థితి నెలకొందని మండల రేషన్ డీలర్ సంఘం అధ్యక్షుడు పురం రాజేశ్వరరావు ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రేషన్ డీలర్లకు గౌరవ వేతనంతో పాటు అన్ని సౌకర్యాలు కల్పిస్తామని చెప్పినట్లు తెలిపారు. నెలల తరబడిగా నెల నెల రావలసిన కమిషన్ కూడా అందడం లేదన్నారు. రావలసిన కమిషన్ అందక అప్పు చేసి హమాలీలకు, అద్దె భవనానికి డబ్బులు చెల్లించాల్సిన పరిస్థితి నెలకొందని అన్నారు. ప్రభుత్వము తక్షణం స్పందించి రేషన్ డీలర్లకు రావలసిన కమిషన్ తో పాటు గౌరవ వేతనాన్ని కల్పించాలని కోరారు. మండలానికి చెందిన పలువురు రేషన్ డీలర్లు బంధు పాటించాయి.

## మోడీ చిత్ర పటానికి క్షీరాభిషేకం

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త:**

మండల కేంద్రంలో దేశ ప్రధాని నరేంద్ర మోడీ చిత్ర పటానికి శుక్రవారం నాయకులు పాలాభిషేకం చేశారు. జి ఎస్టీ తగ్గించడముతో పాటు పేద ప్రజల మేలు కోసం ఎల్లప్పుడూ పరితపించే గొప్ప నాయకుడు అని బిజెపి మండల అధ్యక్షుడు అనిల్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు నాగ సముద్రాల సంతోష్, రాష్ట్ర నాయకులు మేకల మల్లేశం, జిల్లా కార్యవర్గ సభ్యులు కొలనూరు ముత్తక్క, నాయకులు అమ్ముల అశోక్, పినికాసి అనిల్, బూత్ అధ్యక్షులు తుమ్మనపల్లి కమలాకర్ రావు, కాంపల్లి రాజు పాల్గొన్నారు.

## అనంతనగర్‌లో అన్నదానం

**సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త:**



గణేష్ ఉత్సవాల్లో భాగంగా సిరిసిల్ల పట్టణంలోని అనంత నగర్లో అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో ఈ అన్న దాన కార్యక్రమం చేపట్టారు. వినాయ కునికి ఉదయం పూజలు చేసిన అనంతరం అన్నదానం లో పెద్దఎత్తున భక్తులు పాల్గొన్నారు.

# సిరిసిల్ల వార్త



## ప్రధాని మోదీ చిత్రపటానికి పాలాభిషేకం

**గంభీరావుపేట, ప్రభాతవార్త:**



దేశవ్యాప్తంగా జీఎస్టీ తగ్గించి సామాన్యులకు సుగమం చేయడాన్ని హర్షిస్తూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చిత్రపటానికి శుక్రవారం పాలాభిషేకం నిర్వహించారు. మండల బిజెపి అధ్యక్షుడు కోడె రమేష్ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ కు కృతజ్ఞతలు తెలిపారు. కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం నిత్యవసర వస్తువులపై జీఎస్టీ తగ్గిస్తూ ప్రతిపాదించిన సంస్కరణలు జీఎస్టీ కౌన్సిల్ ఏకాభిప్రాయానికి రావడం హర్షణీయమన్నారు. సామాన్య ప్రజలకు మెరుగైన జీవన సౌకర్యాలను కల్పించడంతోపాటు రైతులు, ఎంఎస్ఎంఈలు, మధ్యతరగతి, మహిళలు మరియు యువతకు లాభం కలిగించేలా అన్ని వర్గాల ప్రజలకు ఈ సంస్కరణలు దోహదపడతాయని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి దేవసాని కృష్ణ, మండల ప్రధాన కార్యదర్శి మల్లేష్ యాదవ్, సీనియర్ నాయకులు రాజు గౌడ్, దేవేందర్ గౌడ్, డాక్టర్ సత్యనారాయణ, శ్రీనివాస్, మోహన్, నర్సింలు, నాగరాజు గౌడ్, మహిళా మోర్చా అధ్యక్షురాలు జమున, చంద్రం యాదవ్ లతోపాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## యూరియా కోసం గణనాతునికి వినతి

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త:**



ప్రభుత్వం రైతులకు వెంటనే యూరియా సరఫరా చేసేలా గణనాతుడు కరుణించాలని బిఆర్ఎస్ నాయకులు శుక్రవారం వినతిపత్రం అందించారు. నాయకులు బొజ్జ గణ పయ్యకు ప్రత్యేక పూజలు చేశారు. రైతులను ఆదుకోవడములో ప్రభుత్వం పూర్తిగా విఫలం అయ్యిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ ఉపసర్పంచ్‌ల ఫోరమ్ అధ్యక్షులు సాదుల్, రమేష్, సావనపల్లి వనజఅనిల్, మాజీ ఉపసర్పంచ్ గుండేటి ప్రశాంత్, మల్యాల రాజశేఖర్, దయ్యాల మహేష్, సమీర్, గొర్రె విక్కీ, గుర్రం తిరుపతి రెడ్డి, పండగ వేణు, నందు, పండగ అర్జున్, లింగంపల్లి బాబు, చింటూ, దాసరి కిరణ్, నవీన్, సన్నీ, అఖిల్, ఇమ్రాన్, బైరి మహేష్, బండారి రవి పాల్గొన్నారు.

## ఘనంగా మహమ్మద్ ప్రవక్త జన్మదిన వేడుకలు

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:**



ముస్లింల ఆరాధ్య దైవం మహమ్మద్ ప్రవక్త జన్మదిన పురస్కరించుకొని సిరిసిల్ల మజీద్ కమిటీ ఆధ్వర్యంలో రోగులకు శుక్రవారం పండ్లు బ్రెడ్ పంపిణీ చేశారు. ముస్లింలు అత్యంత భక్తిశ్రద్ధలతో వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మజీద్ కమిటీ అధ్యక్షుడు సమీ మాట్లాడుతూ సమస్త మానవాళి శాంతి కోసం మహమ్మద్ ప్రవక్త తన ప్రవచనాలని బోధించాలని అన్నారు. కులమత బేధాలు లేకుండా అందరితో ప్రేమతో ఉండాలని తోచిన సహాయాన్ని తోటి వారికి అందించాలని మహమ్మద్ ప్రవక్త సూచించినట్లు తెలిపారు. అలాగే సిరిసిల్ల పట్టణంలోని ఇస్లాంపూర్ యూత్ ఆధ్వర్యంలో ఖీర్ ఫాతిహా చేసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షుడు ఎండి సలీం, మజీద్ కమిటీ ప్రధాన కార్యదర్శి రఫిక్ , రైస్, మునీర్, ఫయాజ్, అంజాద్, షాదాబ్, చాంద్, పర్వేజ్, తదితరులు పాల్గొన్నారు.

# మూడపల్లి గ్రామ అభివృద్ధికి ప్రత్యేక కృషి

### -రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్
### -కమ్యూనిటి భవన నిర్మాణనికి భూమి పూజ



చందుర్తి సెప్టెంబర్ 5 ప్రభాతవార్త:

చందుర్తి మండలం మూడపల్లి గ్రామ అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తామని మూడపల్లి బ్రిడ్జి నిర్మాణ పనులు త్వరలో ప్రారంభం కానున్నట్లు రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు,శుక్రవారం చందుర్తి మండలం మూడపల్లి గ్రామంలో కమ్యూనిటీ భవన నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కమ్యూనిటీ భవనాలు పలు సమస్యల పరిష్కారానికి వేదికలుగా నిలుస్తాయని తెలిపారు.. రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమనికి పాటుపడుతుందని అందులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం తరఫున కమ్యూనిటీ భవనాల నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు..మూడపల్లి గ్రామంతో తనకు 1995 నుండి అనుబంధం ఉందని తెలిపారు..మూడపల్లి గ్రామంలో బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన చేయడం జరిగిందని ఇప్పటికే టెండర్లు పూర్తి అయ్యాయని త్వరలోనే పనులు ప్రారంభం అవుతాయని తెలిపారు,మూడపల్లిహన్మజిపేట,ఎన్గల్ గ్రామాల మధ్య రోడ్డు నిర్మాణము కోసం ప్రతిపాదనలు పంపించినట్లు తెలిపారు.. గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చింతపంటి రామస్వామి, మాజీ జెడ్పిటిసి నాగం కుమార్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బొజ్జ మల్లేశం నాయకులు బాణాల రవీందర్ రెడ్డి, పుల్కం లచ్చయ్య, దూది శ్రీనివాసరెడ్డి ముస్కు ముకుంద రెడ్డి, వట్టి మల్ల రవి, నీరటి ప్రసాద్ పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త

## జాబితాపూర్‌లో ఘనంగా వినాయక నిమజ్జనం వేడుకలు

-ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ ఎంపిటిసి స్వప్న శ్రీనివాస్

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ జాబితాపూర్ గ్రామంలో నక్క బాయ్స్ (శ్రీరామసేన)సారధ్యంలో గణపతి నిమజ్జన వేడుకలు ఘనంగా నిర్వహించారు తొమ్మిది రోజులు పూజలు అందుకున్న గణనాథున్ని భక్తుల కోలాటాల మధ్య తీసుకెళ్లి చెరువులో నిమజ్జనం చేశారు అంతకుముందు గల్లీ బాయ్స్ ఆధ్వర్యంలో వినాయక నవరాత్రుల్లో బాగంగా ఏర్పాటు చేసిన గణపతి వద్ద పూజలు అందుకున్న లడ్డుకు శుక్రవారం లక్కీ డ్రా నిర్వహించారు లడ్డు లక్కీ డ్రా ద్వారా బొమ్మ కంటి రిషిత భార్గవ్ దక్కించుకున్నాడు ఈ సందర్భంగా మాజీ ఎంపిటిసి చిత్తారి స్వప్న శ్రీనివాస్ భార్గవ్ కు లడ్డును అందించి సన్మానించి అభినందించారు అనంతరం స్వప్న శ్రీనివాస్ మాట్లాడుతూ గణపతిని తొమ్మిది రోజుల పాటు పూజించి వారి ఆశీస్సులతో ద్వితీయ సంవత్సరం కూడా గణపయ్యను పూజించుకునే అవకాశం రావాలని సుఖశాంతులతో ప్రజలందరి దీవించాలని ఆకాంక్షించారు.

## జీ. ఎస్.టీ తగ్గించిన సందర్భంగా బిజెపి ఆధ్వర్యంలో పాలాభిషేకం

### -బిజెపి పేద ప్రజల ప్రభుత్వం
### -బీర్ పూర్ మండల అధ్యక్షుడు ఆడేపు నరసయ్య



బీర్ పూర్ ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండల భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో దేశంలో జీఎస్టీ తగ్గించి పేద ప్రజలపై పడుతున్న భారాన్ని తగ్గించిన సందర్భంగా కృతజ్ఞతలు తెలుపుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్, నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ లకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షుడు మాట్లాడుతూ బిజెపి పేద ప్రజల గురించి ఆలోచించే పార్టీ అని ప్రజలపై ఆర్థిక భారం పడుతుందని ఆలోచించి నిత్యవసరాలు అయిన వస్తువులపై జిఎస్టి తగ్గించడం చాలా అభినందించదగిన విషమని దీనిబట్టి బిజెపి పేద ప్రజల పార్టీ అని అర్థమవుతుందని తెలిపారు. బడుగు బలహీన వర్గాలు పేద ప్రజలు అందరు బాగుండాలని అందరినీ సమానంగా ఎదిగేలా చేస్తున్నారని తెలిపారు. నరేంద్ర మోడీ అవలంబిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తామని స్థానిక సంస్థలు ఎన్నికల్లో బిజెపి జెండా ఎగురవేస్తామని సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పాత రమేష్, మండల ప్రధాన కార్యదర్శి బండారి రవి, ఉపాధ్యక్షుడు గర్శ కుర్తి రమేష్, కస్తూరి లక్ష్మణ్, మరియు బిజెపి యువ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## దిశా కమిటీ సభ్యునికి ఘన సన్మానం



బీర్ పూర్ ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలం కోల్వాయి గ్రామానికి చెందిన తాజా మాజీ జెడ్పిటిసి సభ్యులు పాత రమేష్ జగిత్యాల జిల్లా బిజెపి కార్యదర్శిగా మరియు జిల్లా దిశా కమిటీ మెంబర్గా నియమితులైన సందర్భంగా బీర్పూర్ మండల బిజెపి శాఖ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీర్ పూర్ మండల బిజెపి అధ్యక్షుడు ఆడేపు నరసయ్య, ప్రధాన కార్యదర్శి బండారి రవి, మండల ఉపాధ్యక్షులు ఘర్శకుర్తి రమేష్, కస్తూరి లక్ష్మణ్ పాల్గొన్నారు.

## రెడ్డి జన సంక్షేమ సంఘుంల ఆధ్వర్యంలో వినాయకుడి లడ్డూ వేలం 51 వేలు



జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:

జగిత్యాల రెడ్డి సంఘం కన్వెన్షన్ హాల్‌లో రెడ్డి జనసంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నెలకొల్పిన వినాయకుడి సన్నిధిలో శుక్రవారం లడ్డు వేలం నిర్వహించారు. ఈ లడ్డూ వేలంలో మాజీ మున్సిపల్ చైర్మన్ తాటిపర్తి విజయలక్ష్మి ్మ దేవేందర్ రెడ్డి ల కూతురు గుర్రాల వినూత్న రెడ్డి అనుకేత్ రెడ్డి దంపతులు రూ 51 వేలకు దక్కించుకున్నారు.వేలంలో దక్కించుకున్న లడ్డును మాజీ మంత్రి జీవన్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెడ్డి జనసంక్షేమ సంఘం అధ్యక్షులు కొప్పెర వెంకట రెడ్డి, ప్రధాన కార్యదర్శి కిష్టంపేట రాం చంద్ర రెడ్డి, కార్యవర్గ సభ్యులు ఉత్సవ కమిటీ సభ్యులు రెడ్డి కుల బాంధవులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజలందరిని చల్లగా చూడాలి

### -రామగుండం మాజీ ఎమ్మెల్యే, పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కోరుకంటి చందర్

గోదావరిఖని ,ప్రభాతవార్త:





రామగుండం నియోజకవర్గ ప్రజలందరని విఘ్నేశ్వరుడు చల్లగా చూడాలని రామగుండం మాజీ ఎమ్మెల్యే , బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కోరుకంటి చందర్ స్వామి వారిని వెడుకున్నారు. గణేష్ నిమజ్జనం సందర్భంగా మాజీ ఎమ్మెల్యే చందర్ ఆయా గణపతులకు ప్రత్యేక పూజలు చేశారు. నిమజ్జనంకు తరలిన గణపతులు వీడ్కోలు పలికారు. రామగుండం ప్రజలంతా ఎలాంటి కష్టాలు లేకుండా ఎలాంటి విఘ్నాలు లేకుండా స్వామి వారు ఆశీర్వదించించాలన్నారు.

## ప్రత్యేక పూజలు నిర్వహించిన బండి సంజయ్

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:

కరీంనగర్ లో శుక్రవారంగణేశ్ నిమజ్జన కార్యక్రమం ప్రారంభమైంది. ఈ నేపథ్యంలో మహాశక్తి అమ్మవారి ఆలయంలో ఏర్పాటు చేసిన గణేశ్ మండపంలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులతో కలిసి బండి సంజయ్ స్వయంగా గణేశ్ విగ్రహాన్ని ట్రాక్టర్ లో ప్రతిష్టించారు. నిమజ్జనోత్సవ కార్యక్రమాల్లో బండి పాల్గొన్నారు..



## జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపికైన కె. నగేష్

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:



జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం 5 సెప్టెంబర్ 2025, సందర్భంగా విద్యారంగంలో విశేష సేవలందించిన కండ్లపల్లి తెలంగాణ మోడల్ స్కూల్ నందు బాట్నీ ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న కె నగేష్ ఎంపికయ్యారు ఈ ఎంపిక పట్ల స్కూల్ ప్రిన్సిపాల్ ఉపాధ్యాయుల బృందం నగేష్ ను అభినందించారు

# మానకొండూర్‌లో ఘనంగా గణనాథుల నిమజ్జనం

❖ నిమజ్జనాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ప్రమీల సత్పతి, సిపి గౌస్ ఆలం

❖ చెరువు వద్ద పోలీసుల భారీ బందోబస్త్

మానకొండూర్: ప్రభాతవార్త:





మానకొండూర్ మండల కేంద్రంలోని చెరువులో శుక్రవారం గణేష్‌నిమజ్జనం అత్యంత వైభవంగా నిర్వహించారు. మానకొండూర్ చెరువులో నిర్వహించే గణేష్ నిమజ్జనాన్ని జిల్లా కలెక్టర్ పమేలసత్పతి,సిపి గౌస్‌అలం ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు.ముందుగా గణేష్ నిమజ్జనం ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించారు. మానకొండూర్ పెద్దచెరువులో అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేపట్టారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిమజ్జనం జరిగే ప్రాంతమైన చెరువు వద్ద కరీంనగర్,వరంగల్ రహదారి పక్కన భారీకేడ్లను ఏర్పాటు చేశారు.భారీ గణేష్ విగ్రహాల నిమజ్జనం కోసం చెరువు కట్టపై మూడు భారీ యంత్రాలను ఏర్పాటు చేశారు.చెరువుకు మరో పక్కన మరొక క్రెన్ ఏర్పాటు చేసి చిన్న గణేష్ విగ్రహాలను నిమజ్జనం చేస్తున్నారు. నిమజ్జనం జరిగే ప్రాంతంలో తాగునీటిని ఏర్పాటు చేశారు.మానకొండూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది శిబిరం ఏర్పాటు చేశారు.భక్తుల సౌకర్యం కోసం పోలీస్ కంట్రోల్ రూమ్,సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. నవరాత్రులను అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకున్న భక్తులు శోభాయాత్రతో తరలివచ్చి చెరువులో గణేష్ విగ్రహాలను నిమజ్జనం చేశారు. కరీంనగర్ రూరల్ ఏసిపి విజయ్ కుమార్



ఆధ్వర్యంలో మానకొండూర్ సిఐ బొలిమల్ల సంజీవ్ పోలీసు సిబ్బందితో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. కరీంనగర్ సిపి గౌస్ ఆలం శుక్రవారం సాయంత్రం నిమజ్జనం జరిగే ప్రాంతమైన మానకొండూర్ చెరువును పరిశీలించి పోలీసు అధికారులు,సిబ్బంది,వాలంటీర్లకు నిమజ్జనానికి సంబంధించి పలు సూచనలు చేశారు. మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్ మానకొండూర్ చెరువు వద్ద గణేష్ నిమజ్జనం పరిశీలించారు.మానకొండూరులో చెరువులో మధ్యాహ్నం చిన్న చిన్న విగ్రహాలతో నిమజ్జనం ప్రారంభమైంది.కరీంనగర్ నగరంతో పాటు మండలంలోని వివిధ గ్రామాల చిన్న,పెద్ద గణేష్ విగ్రహాలు కలిపి మొత్తం సుమారు వెయ్యి వరకు మానకొండూర్ చెరువులో కీ నిమజ్జనం కోసం రానున్న దృష్ట్యా అధికారులు పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేశారు. మానకొండూరు చెరువులో జిల్లా కలెక్టర్, సిపి అధికారికంగా గణేష్ నిమజ్జనాన్ని రాత్రి 9 గంటల వరకు ప్రారంభించారు. మానకొండూరులో అత్యంత వైభవంగా నిర్వహించ గణేష్ నిమజ్జనాన్ని తిలకించేందుకు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి జగదీష్, తాసిహల్దార్ విజయ్ కుమార్, సీఐ సంజీవ్, ఎంపీడీవో వరలక్ష్మి, ఆర్ ఐ లు ప్రీతి, అశోక్, విద్యుత్ శాఖ ఎస్ఈ మేక రమేష్ బాబు, డిఈ తిరుపతి, చంద్రమోళి, ఏ డి శ్రీనివాస్ గౌడ్, మండల ఏఈ సత్యనారాయణ, గ్రామపంచాయతీ కార్యదర్శి రేవంత్ రెడ్డి, కరీంనగర్ మున్సిపల్ అధికారులు, రెవెన్యూ, పోలీస్ సిబ్బంది, వాలంటరీలు పాల్గొన్నారు.

## అల్ఫోర్స్ లో వినాయక నిమజ్జన ఉత్సవ సంబరాలు

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:



తొమ్మిది రోజులపాటు విఘ్నేశ్వరునికి విశిష్ట పూజలను అందించడం, స్వామివారికి వివిధ రకాల ద్రవ్యాలతో వివిధ రకాల పూజలను వేదబ్రహ్మణుల సమక్షంలో నిర్వహించడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నామని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి అన్నారు.శుక్రవారం కరీంనగర్ లోని అల్ఫోర్స్ విద్యా సంస్థల్లో ఏర్పాటు చేసినటువంటి వివిధ గణపతి మండపాల్లో నిర్వహించినటువంటి నిమజ్జన మహోత్సవ పూజ కార్యక్రమానికి ప్రధాన కర్తగా హాజరై ఆయన మాట్లాడారు.విఘ్నాలకు అధిపతి అయినటువంటి ఆ గణనాధుని కొల్చడం ద్వారా జీవితంలో ఎదురైనటువంటి సమస్యలతో పాటు విజయానికి అడ్డుగా ఉన్నటువంటి అడ్డంకులను చాలా సులభంగా తొలగించవచ్చని చెప్పారు. గణనాథుని తొమ్మిది రోజులపాటు వివిధ రకాల పూజలతో స్వామివారిని చానా వైభవంగా పూజించడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరూ గణపతి వలె తల్లిదండ్రుల పట్ల విధేయతతో ఉండాలని,గురువుల పట్ల మర్యాదగా వ్యవహరించాలన్నారు. విద్యార్థులు ఉన్నతమైన శిఖరాలను అధిరోహించి సమాజానికి గొప్ప సూచికగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల, కళాశాలల ప్రిన్సిపాల్స్, వైస్ ప్రిన్సిపాల్స్,సిబ్బంది, తల్లిదండ్రులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## సిబ్బంది సహకారం అనిర్వచనీయం

అదనపు కలెక్టర్ అరుణశ్రీ

గోదావరిఖని, ప్రభాతవార్త:



గణేష్ నిమజ్జన ఏర్పాట్లు చేయడంలో సహకరించిన వివిధ విభాగాల అధికారులకు,సిబ్బందికి అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), రామగుండం నగర పాలక సంస్థ కమీషనర్ (ఎఫ్ఏసి) జె.అరుణ శ్రీ కృతజ్ఞతలు తెలిపారు. కాగా వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా మెప్మా విభాగం నుండి ఇందిర మహిళాశక్తి యూనిట్ లను ప్రోత్సహించడానికి అదర్శ స్లమ్ సమాఖ్య లో క్యాటరింగ్ సేవలు అందిస్తున్న దుర్గా మాత మహిళా స్వశక్తి సంఘం ద్వారా వినాయక నిమజ్జనవిధులు నిర్వహించిన పోలీస్, మునిసిపల్,ఇతర విభాగాల సిబ్బందికి మధ్యాహ్నం 700 మందికి సాయంత్రం 1200 మందికి రెండు పూటలా రామగుండం నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో భోజనాలు ఏర్పాటు చేయించారు.

## జిడికె 11వ గనిలో కొమురయ్య వర్ధంతి

గోదావరిఖని, ప్రభాతవార్త.

సింగరేణి ఆర్జీ 1లోని జిడికె 11వ గనిలో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మనుబోతుల కొమురయ్య 29వ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా కొమురయ్య చిత్ర పటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. సింగరేణిలో పెన్షన్ ప్రదాత మహానేత కొమురయ్య అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ గొడిశల నరేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిఎం కమిటీ మెంబర్ సిద్ధమల రాజు, శంకరయ్య, ఫిట్ కమిటీ నాయకులు పొన్నం రంజిత్, కుక్కల శ్రీనివాస్, కత్తుల మల్లేష్, యాకయ్య, శంకర్, మందల కిరణ్, రమేష్, కిరణ్, రఘు, సురేష్, క్రాంతి తదితరులున్నారు.

# కరీంనగర్ వార్త

## అచీవర్స్ లో గణేశ్ నిమజ్జన శోభాయాత్ర

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:



కరీంనగర్ అచీవర్స్ యాక్టివ్ స్కూల్‌లో గణేశ్ చతుర్థి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో, సాంస్కృతిక ఉత్సాహంతో శుక్రవారం ముగిశాయి. పూజా కార్యక్రమం అనంతరం, విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు కలిసి గణేశ్ నిమజ్జన శోభాయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ చైర్మన్ చెర్మల వెంకటేశ్వర్లు, స్కూల్ హెడ్ పల్లవి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు ఉత్సాహంగా పాల్గొన్నారు. అచీవర్స్ యాక్టివ్ స్కూల్ సాంస్కృతిక విలువలను కాపాడుతూ, విద్యార్థుల్లో భక్తి, సమాజపట్ల బాధ్యతను పెంపొందించేలా ఇలాంటి కార్యక్రమాలను నిర్వహిస్తోందనీ స్కూల్ చైర్మెన్ తెలిపారు.

## పారమిత ప్రిన్సిపాల్‌కు గురుబ్రహ్మ అవార్డు

కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:



అల్గునూరులోని పారమిత వరల్డ్ స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీకర్ మొహరిర్ కి ప్రతిష్టాత్మకమైన గురుబ్రహ్మ అవార్డు లభించింది. ఎస్ఆర్ఎఫ్ నిర్వహించిన ఒలంపియాడ్ టెస్ట్‌లో విశిష్ట సేవలకు గుర్తింపుగా ఈ అవార్డు ప్రదానం చేశారు.ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా గురువారం హైదరాబాద్ లోని పొట్టిశ్రీరాములు తెలుగువిశ్వవిద్యాలయం ప్రాంగణంలో జరిగిన గురుబ్రహ్మ అవార్డు మహోత్సవంలో ప్రముఖ సామాజికవేత్త డా. జయ ప్రకాశ్ నారాయణ చేతుల మీదుగా ఆయన ఈ అవార్డును అందుకున్నారు. శ్రీకర్ మొహరిర్ విద్యారంగంలో తన కృషి, విద్యార్థుల సమగ్ర అభివృద్ధి కోసం చేస్తున్నకృషిని గుర్తించి ఈ అవార్డు లభించడం ఆనందంగా ఉందని తెలిపారు.ఈ అవార్డు పొందిన శ్రీకర్ ను పారమిత విద్యాసంస్థల చైర్మెన్ డా.ఈ ప్రసాద్‌రావు,డైరెక్టర్స్ ప్రసూన, అనుకర్‌రావు,వి.యు.యం ప్రసాద్, రష్మిత, టి.యస్.వి రమణ,రాకేష్,హన్మంతరావు,ఉపాధ్యాయులు అభినందించారు.

## గణనాథులను దర్శించుకున్న అంజుత్ రావు

మానకొండూర్: ప్రభాతవార్త:



మండలంలోని గంగిపల్లి గ్రామంలో కాంగ్రెస్ నాయకులు శుక్రవారం గణపతి మంటపాలను సందర్శించి గణనాథులను దర్శించుకున్నారు. మానకొండూర్ సింగిల్ విండో డైరెక్టర్ వాల అంజుత్ రావు,గ్రామ నాయకులు వివిధ కాలనీలలో ఉన్న గణపతి మంటపాల వద్దకు వెళ్లి గణనాథులను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.గణపతి మంటపాల నిర్వాహకులు కాంగ్రెస్ నాయకులు అంజుత్ రావును శాలువాలతో సన్మానించి,దేవుని ప్రసాదం అందజేశారు. అనంతరం ఇందిరమ్మ ఇళ్ళు స్లాబ్ నిర్మాణం ప్రారంభం.. గంగిపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ళు నిర్మించుకునే లబ్ధిదారురాలు శుక్రవారం ఇంటి స్లాబ్ నిర్మాణం చేసుకోగా,కాంగ్రెస్ నేత,డైరెక్టర్ వాల అంజుత్ రావు ఇంటిని పరిశీలించి టెంకాయ కొట్టి స్లాబ్ నిర్మాణం ప్రారంభించారు.

## యూరియా కోసం రైతుల కష్టాలు... తీరెదెన్నడో....!!!

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:**

రైతుల యూరియా కష్టాలు రోజురోజుకి తగ్గడం లేదు..... ఈ కష్టాలు తీరెదెన్నడో అని రైతులు చర్చించుకుంటున్నారు. యూరియా బస్తా కోసం శుక్రవారం తెల్లవారుజాము నుండే హుజురాబాద్ సింగిల్ విండో కార్యాలయం ముందు రైతులు బారులు తీరారు. గంటలుగా నిలుచోవడంతో ఇబ్బంది కావడంతో అమ్మనగుర్తికు చెందిన బరిగే గట్టయ్య అనే రైతు రోడ్డుపైనే చాప వేసుకుని కూర్చుని తమ నిరసనను తెలిపాడు. శుక్రవారం యూరియా లోడు వస్తుందని తెలుసుకున్న రైతులు తెల్లవారుజాము నుండే



సింగిల్ విండో కార్యాలయం ముందు బారులు నిలుచున్నారు. రైతులు బారులు తీరిన విషయం తెలుసుకున్న పోలీసులు బందోబస్తు నిర్వహించారు. సింగిల్ విండో అధికారులు యూరియా కోసం లైన్లో నిల్చున్న వారికి టోకెన్లు పోలీసుల సహాయంతో అందించారు. ఒక రైతుకు రెండు బస్తాల చొప్పున టోకెన్లు అందించారు. కాగా వచ్చే లారీ లోడు కంటే ఎక్కువ మంది రైతులు లైన్ లో ఉండడంతో వారికి సైతం టోకెన్లు ఇచ్చి శుక్రవారం యూరియా తీసుకొని వారికి మళ్లీ వచ్చినప్పుడు వారికే ఇవ్వడం జరుగుతుందని సింగిల్ విండో సీఈవో వివేక్ తెలిపారు. తమ పరిస్థితి ఏమిటని మూడో దఫా యూరియా వారికి చల్లకపోతే దిగుబడి తగ్గిపోతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ ప్రభుత్వం రైతులకు సరిపోయే విధంగా యూరియాను ఎందుకు తెప్పించలేకపోతుందని వారు అన్నారు. రైతులకు యూరియా అవసరాలు గుర్తించి ముందుగా ప్రభుత్వం జాగ్రత్త పడితే రైతులకు యూరియా కష్టాలు ఉండకపోయేవని వారన్నారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి రైతుల యూరియా కష్టాలు తీర్చాలని కోరుతున్నారు.

## జీఎస్టీ తగ్గింపు పట్ల ప్రధాని మోదీ ఫ్లెక్సీకి పాలాభిషేకం

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:**

ప్రధాని మోదీ జీఎస్టీని తగ్గిస్తూ పేద, రైతు, మధ్య తరగతి ప్రజలకు ఊరట కలిగించే నిర్ణయాలు తీసుకోవడం పట్ల శుక్రవారం హుజురాబాద్ పట్టణంలో బిజెపి నాయకులు సంబరాలు జరిపారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి ప్రధాని మోదీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల సంక్షేమమే ధ్యేయంగా తీసుకుని ఎన్డిఏ ప్రభుత్వం ముందుకెళ్తోందన్నారు. జీఎస్టీ తగ్గింపు నిర్ణయం వల్ల ప్రతి పేద, మధ్య తరగతి కుటుంబానికి నేరుగా లాభం చేకూరబోతుందని, దినసరి అవసరాల వస్తువులు, గృహ వినియోగ వస్తువులపై ధరలు తగ్గడం వల్ల జీవన వ్యయం గణనీయంగా తగ్గనుందని అన్నారు. నిత్యవసర వస్తువులన్నింటిని 18 శాతం నుంచి 5 శాతం కి తగ్గిందన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక అభివృద్ధి పూర్తిగా ఆగిపోయిందని, పెట్టుబడులు రావడం లేదని, పరిశ్రమలు కుదేలవుతున్నాయని, రైతులు, ఉద్యోగులు నిరాశ చెందుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు తూర్పాటి రాజు, జిల్లా కార్యవర్గ సభ్యులు గంగిశెట్టి ప్రభాకర్, తూముల శ్రీనివాస్, జిల్లా కౌన్సిల్ మెంబర్ రావుల వేణు, నాయకులు గంగిశెట్టి రాజు, నల్ల సుమన్, కొలిపాక శ్రీనివాస్, ఎండి. అజార్, సబ్బని రమేష్, యాంసాని శశిధర్, బొరగాల సారయ్య, నరాల రాజశేఖర్, పడారి కొమరయ్య, కొండల్ రెడ్డి, చైతన్య రెడ్డి, మర్రి రవీందర్, చీదురాల శ్రీనివాస్, లక్ష్మి, దేవరాజ్, పృథ్వీ, కరుణాకర్, ఒడ్నాల చంద్రిక, మోతే తిరుపతి, పోతుల సంజీవ్, నాంపల్లి సుమన్, పవన్, సంతోష్, వెంకటేష్, రాజు, యాట రాజేష్, కొండల్ రెడ్డి, సదయ్య, భాస్కర్, సాల్మోహన్, దేవేంద్ర, శివకృష్ణ, ఐలయ్య, క్యాస వెంకటేష్, నీలం రవీందర్, అనిల్, రాజశేఖర్, సురేష్, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ ఆసుపత్రి ముందు కాంట్రాక్టు సిబ్బంది సమ్మె

**హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:**

ఆరు నెలలుగా జీతాలు రాకపోతే మా కుటుంబాలను పోషించుకోవాలని హుజురాబాద్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి కి చెందిన పలువురు కాంట్రాక్టు సిబ్బంది ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం హుజురాబాద్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి ముందు వారు సిఐటియు నాయకులతో కలిసి సమ్మెకు దిగారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి ఎడ్ల రమేష్ మాట్లాడుతూ ఆరు నెలలుగా కాంట్రాక్టు సిబ్బందికి వేతనాలు రాకపోవడం, వారి కుటుంబాలు గడవక ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే సంబంధిత



అధికారులు స్పందించి వేతనాలు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఇచ్చే జీతాలు తక్కువని, అవి కూడా సమయానికి ఇవ్వకుండా ఉంటే ఎలా అని అన్నారు. కాంట్రాక్టు సిబ్బంది సమ్మె చేస్తున్నడంతో స్పందించిన ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ నల్ల నారాయణ రెడ్డి కాంట్రాక్టర్ తో మాట్లాడి మూడు నెలల జీతాలు సోమవారం లోగా అందించే ఏర్పాటు చేస్తామని కార్మికులకు స్పష్టం చేయడంతో వారు శాంతించి సమ్మె విరమించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్, జిల్లా కమిటి సభ్యులు కదిరే రమేష్, యూనియన్ నాయకులు రాజయ్య, స్వరూప, రాధ, అనిత, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## గూడూరులో గణపతి నవరాత్రి వేడుకలు

### -- 141 రకాల మహా నైవేద్యం సమర్పణ

**కమలాపూర్, ప్రభాత వార్త:**

కమలాపూర్ మండలం గూడూరు గ్రామంలో గౌరీ సుతా గణేష్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణపతి నవరాత్రి ఉత్సవాలు అపూర్వంగా జరిగాయి. ఈ సందర్భంగా గణపతికి 141 రకాల మహా నైవేద్యం సమర్పించడానికి గ్రామంలోని కొండపాక వాడ మహిళలు కలిసి వచ్చారు. గణపతిని అత్యంత భక్తిశ్రద్ధలతో పూజించి, ప్రత్యేక పూజలతో వేడుకలు ఘనంగా ప్రారంభించారు. పూజల తర్వాత తాజా పండ్లు, పువ్వులు, కూరగాయలు, ధాన్యాలు, స్వీట్లు, రుచికరమైన వంటకాలతో సహా 141 రకాల వస్తువుల నైవేద్యాలను సమర్పించారు. భక్తులు అన్ని ప్రయత్నాలలో ఆనందం, శ్రేయస్సు, విజయాన్ని కోరుతూ గణపతి ఆశీస్సుల కోసం ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని మహా నైవేద్యాన్ని తిలకించేందుకు, గణపతిదేవుని ఆశీస్సులు పొందేందుకు తరలివచ్చారు. గౌరీ సుత గణపతి అసోసియేషన్ భక్తులు మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా కొండపాక వాడలో గణపతి దేవుణ్ణి ప్రతిష్టాపన చేసి నవరాత్రులు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి గణపతిని దర్శిస్తున్నామని తెలిపారు. ఈ సంవత్సరం గణపతికి ప్రత్యేకంగా 141 మహా నైవేద్యాలను భక్తిశ్రద్ధలతో తయారు చేసి సమర్పించడం జరిగిందని వివరించారు. ఈ కార్యక్రమంలో గౌరీ సుతా గణపతి అసోసియేషన్ అధ్యక్షులు శ్రీరాముల రమేష్, ఉపాధ్యక్షులు కొండపాక రవి, పిల్లల సంతోష్, నరహరి సునీల్ కుమార్, కొండపాక శ్రీకాంత్, తడక నాగరాజు, కొండపాక హరి శంకర్, తాళ్లపెల్లి రాజు, కొండపాక రజనీకాంత్, మహిళలు, భక్తులు పాల్గొన్నారు.



## అన్నదానం గొప్పది.... ఏసిపి ప్రశాంత్ రెడ్డి

**కమలాపూర్, ప్రభాత వార్త:**

హన్మకొండ జిల్లాలోని కమలాపూర్ మండల కేంద్రంలో గణపతి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. విశ్వసాయి యూత్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన గణపతి దేవుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాజీపేట ఏసిపి పింగిలి ప్రశాంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏసిపి ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ అన్నదానం గొప్పది అని, గణపతి దేవుడి ఆశీస్సులతో అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. కుల, మత వర్గ విభేదాలు లేకుండా అందరూ కలిసి మెలిసి ఉండాలని సూచించారు. అన్న ప్రసాద వితరణ కార్యక్రమానికి సమకూర్చిన బాలసాని లత, రమేష్, సాయి తేజ గౌడ్ లను అభినందించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ సురేష్, ఎంపీడీవో గుండె బాబు, సిఐ హరిక్రిష్ణ, డాక్టర్ నరేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాలసాని రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.






## భక్తిశ్రద్ధలతో మిలాదున్ నబీ పండుగ వేడుకలు..

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:**

మానవాళిని వక్రమార్గం నుండి సన్మార్గం వైపు నడిపించడానికి అల్లాహ్ ఆయా కాలంలో ఆయా ప్రాంతాలలో లక్షకు పైగా ప్రవక్తలను అవతరింపజేశాడన్నది విశ్వాసం. అందులో భాగంగానే రబీ ఉల్ అవ్వల్ మాసం మక్కాలో జన్మించిన మహ్మద్ ప్రవక్త పుట్టిన రోజు సందర్భంగా హుజురాబాద్ నియోజకవర్గంలోని జమ్మికుంట, హుజురాబాద్,



కమలాపూర్, వీణవంక, ఇల్లందకుంట మండలాలలో ముస్లిం మత గురువులు మౌలానా నజీర్ ఖురేషి, మహ్మద్ జైరుల్ ఖాద్రీ, సఫీఉర్ రహ్మాన్, మహ్మద్ జలాలొద్దిన్‌ల ఆధ్వర్యంలో ఘనంగా మిలాదున్ నబీ పండుగను ఘనంగా జరుపుకున్నారు. శుక్రవారం జమ్మికుంట మండలం బిజిగీర్‌షరీఫ్ ఇంకూషావలి దర్గాలో మత గురువులు మౌలానా యాసీన్ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా దర్గా కమిటీ అధ్యక్షులు మహ్మద్ ఇక్బాల్, మత గురువులు జైరుల్ ఖాద్రీ, నజీర్ ఖురేషీలు మాట్లాడుతూ ప్రళయాంతం వరకు మానవాళికి సన్మార్గం చూపడానికి అల్లాహ్ అనుజ్ఞను శిరసావహించి విధేయులుగా జీవించే మార్గాన్ని బోధించడానికి అల్లాహ్ పంపిన అంతిమ ప్రవక్త మహ్మద్ ప్రవక్త సల్లాలాహ్ అలైవసల్లం అని ఆయన అన్నారు. మహ్మద్ ప్రవక్త జన్మదిన వేడుకలే.. మిలాదున్ నబీ సంబరాలు అని ఆయన తెలిపారు. అనంతరం ప్రత్యేక ప్రార్ధనలు చేసి మిఠాయిలు పంపిణీ చేసారు. ఆయన చూపిన మార్గాలు శిరసావహిస్తూ, ఆయన చూపిన మార్గంలో నడవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో దర్గా నిర్వాహకులు అబ్దుల్ ఖరీం, మహ్మద్ తౌఫిక్, హాఫీజ్ సుఫీయాన్, అబ్దుల్ రహమాన్, అఫ్రోజ్, జమాల్ అష్రఫ్, నయిమొద్దిన్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

## సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి

**కమలాపూర్, ప్రభాత వార్త:**

కమలాపూర్ లోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అప్పయ్య శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య కేంద్రంలో అందుతున్న వైద్య సేవలను పరిశీలించారు. ముఖ్యంగా మొదటి కాన్పు కోసం వచ్చిన సుప్రజ అనే మహిళకు అందుతున్న సేవలను పరిశీలించి, వారి చికిత్స వివరాలు, అక్కడ అందుతున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా డ్యూటీ డాక్టర్ వరుణ్ మాధవ్ ని కలిసి సామాజిక ఆరోగ్య కేంద్రంలో అందుతున్న సేవలు, అత్యవసర పేషెంట్లకు అందుతున్న వైద్య సేవల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో నర్సింగ్ ఆఫీసర్లు శోభ, సుమన్, సామాజిక ఆరోగ్య కేంద్రం ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు. వైద్య సేవలను మెరుగుపరచడం, రోగులకు మెరుగైన సేవలు అందించడం ఈ సందర్శన యొక్క ముఖ్య ఉద్దేశ్యం అని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ఆసుపత్రి సిబ్బంది పని తీరును కూడా ప్రశంసించారు. మరింత మెరుగైన సేవల కోసం సూచనలు అందించారు.



# ఖని లో ఘనంగా నిమజ్జన వేడుకలు : భారీ బందోబస్తు మధ్య ఊరేగింపు

గోదావరిఖని,ప్రభాతవార్త:



వినాయకచవితి నవరాత్రి ఉత్సవాలు ప్రశాంతంగా ముగిసాయి.తొమ్మిది రోజుల పాటు భక్తుల తో విశిష్ట పూజలందుకున్న బొజ్జ గణపయ్యలను శుక్రవారం నిమజ్జనంకు తరలించారు. గణపతి బొప్పామోరియా అంటూ యువకులు కేరింతల మధ్య గణనాథులను ఊరేగింపుగా తీసుకవెళ్లారు. రామగుండం పారిశ్రామిక ప్రాంతంలోని వివిధ కూడళ్లలో గల వినాయక మండపాల వద్ద ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ఆయా ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో పూజా సామగ్రి, లడ్డు వస్త్రాలు తదితర వాటికి వేలం పాట నిర్వహించారు.భక్తులు పోటాపోటీగా వేలం పాడి దక్కించుకున్నారు.అనంతరం ప్రత్యేక వాహనాల్లో ఉత్సవ మూర్తులను ప్రతిష్టించి డప్పు చప్పుళ్ల మధ్య ఊరేగింపు నిర్వహించారు.మహిళలు,యువకులు ,చిన్నారులు,పెద్దలు నృత్యాలు చేస్తూ వీడ్కోలు పలికారు.దారి వెంట భక్తులు, మహిళలు గణనాథులకు మంగళ హారతులతో నీరాజనాలు. పలికారు.నగరంలోని ఆయా కూడళ్ల నుంచి శోభాయాత్రగా తరలివచ్చిన గణనాథులను గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో వీహెచ్ పి ఆధ్వర్యంలో ప్రత్యేక వేదిక ఏర్పాటు చేసి స్వాగతం పలికారు. అనంతరం సీరియల్ నంబర్ల ప్రకారం గణనాథులను గోదావరి నదికి నిమజ్జనం కోసం సాగనంపారు.కాగా,గోదావరిఖని చౌరస్తా భక్త జనుల తో కిక్కిరిసిపోయింది. ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా రామగుండం సీపీ ఆదేశాల మేరకు గోదావరిఖని ఏసీపీ సారథ్యంలో సీఐలు ఇంద్రసేనారెడ్డి, ప్రసాద రావు ఆధ్వర్యంలో ప్రత్యేక పోలీస్ బృందాలు కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టారు.పెట్రోలింగ్ బృందాలు నగరం లో గస్తీ తిరుగుతూ యువతను కట్టడి చేశారు. నిమజ్జనం వేడుకలు వేడుకలు తెల్లవారు జాము వరకు కొనసాగాయి.

---

# పెద్దపల్లి వార్త

## ఘనంగా సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి వేడుకలు

పెద్దపల్లి, ప్రభాతవార్త:



సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి వేడుకలను పెద్దపల్లిలో ఘనంగా నిర్వహించారు.పట్టణంలోని అమర్ నగర్ చౌరస్తా వద్ద గల సర్వేపల్లి రాధాకృష్ణ విగ్రహానికి పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఉపాధ్యాయులు, స్థానిక నాయకులతో కలిసి పూలమాలలు వేసి అలంకరించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.అదేవిధంగా పెద్దపల్లిలోని సిరి పంక్షన్ హాల్లో పెద్దపల్లి రెసిడెన్షియల్ టీచర్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి, సర్వేపల్లి రాధాకృష్ణ గొప్పతనాన్ని వివరించారు. తెలంగాణ ప్రభుత్వం విద్యా రంగానికి, ఉపాధ్యాయులకు అందిస్తున్న సేవలను వివరించారు.అనంతరం ఎమ్మెల్యేను ఉపాధ్యాయుల బృందం ఘనంగా సన్మానించింది. ఈ కార్యక్రమంలో ఎంయుటి సురేందర్ కుమార్, విద్యార్థికారులు, ఉపాధ్యాయులు, తదితరులున్నారు.

---

## కార్మిక వర్గం కోసం కృషి చేసిన మహనీయులు కొమురయ్య

గనులు, డిపార్ట్మెంట్ల ఆధ్వర్యంలో ఘనంగా కొమురయ్య 29వ వర్ధంతి

గోదావరిఖని, ప్రభాతవార్త:



బొగ్గు గని కార్మికుల పెన్షన్ సాధకుడు, నిరంతర కార్మిక వర్గ శ్రేయస్సు కోసం పాటు పడిన మహా నాయకులు సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్(ఎఐటియుసి)మాజీ ప్రధానకార్యదర్శి మనుబోతుల కొమురయ్య అని యూనియన్ ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్, బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం అన్నారు. శుక్రవారం ఎఐటియుసి ఆర్జీ 1 బ్రాంచి ఆధ్వర్యంలో గనులు, డిపార్ట్మెంట్లలో, గోదావరిఖని భాస్కర్ రావు భవన్లో జరిగిన కొమురయ్య 29వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్ర పటాలకు కార్మికులు, ఎఐటియుసి నాయకులు, కార్యకర్తలు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అమరుల ఆశయ సాధన కోసం ఎఐటియుసి నిరంతరం కృషి చేస్తూ కార్మికుల హక్కులను సాధిస్తామని వారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గోసిక మోహన్, గౌతం గోవర్ధన్, నగర కార్యదర్శి కనకరాజు, ఎఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి ఆఫీస్ బేరర్స్ సంకె అశోక్, సయ్యద్ సోహేల్, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు తొడుపునూరి రమేశ్ కుమార్, కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఆర్జీ వన్ అధ్యక్షులు ఎంఎ గౌస్ తదితరులున్నారు.

## లక్కీడ్రాలో పది కిలోల లడ్డు కైవసం చేసుకున్న ప్రణయ్ కుమార్ గౌడ్

ఓదెల, ప్రభాతవార్త:



ఓదెల మండలంలోని పొత్కపల్లి గ్రామంలో లక్కీ డ్రా ద్వారా గణపతి లడ్డూను ఓ భక్తుడు సొంతం చేసుకున్నాడు. పొత్కపల్లి శ్రీ విఘ్నేశ్వర యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అదే గ్రామానికి చెందిన నల్లగోని భవాని వెంకటేష్ గౌడ్ తన కుమారుడు ప్రణయ్ కుమార్ (చిన్నా) పేరుపై రూ.101 రూపాయ ల కూపనను లక్కీ డ్రా వేశాడు. నవరాత్రులు పూజలు అందుకున్న స్వామి వారి పది కిలో ల లడ్డును లక్కీ డ్రా లో సొంతం చేసుకున్నాడు. విఘ్నేశ్వర యూత్ కమిటీ సభ్యులు శాలువాతో ఘనంగా సన్మానం చేశారు లడ్డు రావడం పట్ల వెంకటేష్ గౌడ్ సంతోషం వ్యక్తం చేశారు.ప్రజలందరికీ ఎల్లవేళలా గణపతి ఆశీస్సులు ఉండాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

---

## జిఎస్టి తగ్గింపుతో ప్రధాని మోదీ చిత్ర పటానికి పాలాభిషేకం

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



జిఎస్టి తగ్గింపుతో గోదావరిఖని మార్కండేయకాలనీలో లక్ష్మీనగర్ బిజెపి మండల అధ్యక్షుడు ఊరగొండ అవర్ల ఆధ్వర్యంలో శుక్రవారం ప్రధాని నరేంద్రమోదీ చిత్ర పటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి రామగుండం ఇన్ఛార్జి కందుల సంధ్యారాణి హాజరై పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రధానమంత్రి మోదీ ఆధ్వర్యంలో అమలవుతున్న జిఎస్టీ సంస్కరణలు సాధారణ ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తూ, వ్యాపార వర్గాలకు ఊరటనిస్తున్నాయని అన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థను మరింత బలపరచడంలో మోదీ విజన్ కీలకపాత్ర పోషిస్తోందని అన్నారు. ఈ నిర్ణయం ద్వారా ప్రజలకు నేరుగా లాభం చేకూరుతుందని అన్నారు. గత దశాబ్ద కాలంగా మోదీ ప్రభుత్వం తీసుకున్న సాహసోపేత ఆర్థికసంస్కరణలు దేశానికి కొత్త దిశను చూపించాయని అన్నారు.ముఖ్యంగా జీఎస్టీ తగ్గింపులు పన్ను నిర్మాణాన్ని సులభతరం చేసి, చిన్న వ్యాపారులు మరియు సాధారణ కుటుంబాలకు ఉపశమనాన్ని కలిగిస్తున్నాయని అన్నారు. క్యాన్సర్, అరుదైన వ్యాధులపై జీఎస్టీ జీరో పర్సెంట్ చేసి నిరుపేద కుటుంబాలకి మోదీ అండగా నిలిచారని అన్నారు. ఈకార్యక్రమంలో మెరుగు శ్రీనివాస్,అంటె రాజ్కుమార్చారి,కందుల పోచం, జక్కని బాలు,జక్కని సమ్మయ్య,రాజలక్ష్మి,సిలారపు కళ్యాణ్,వంశీ, సాయి, కృష్ణ,శివ,కర్నాకర్,దివ్య,స్వాన్సి,ప్రిన్సి,భాగ్య,వరలక్ష్మి తదితరులున్నారు.

## తెలుకుంట లో ఘనంగా నిమజ్జన వేడుకలు

జూలపల్లి,ప్రభాతవార్త:



జూలపల్లి మండలం తెలుకుంట గ్రామంలోని బాల గణేష్ యూత్ ఆధ్వర్యం లో వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు ప్రశాంతంగా ముగిసాయి.తొమ్మిది రోజుల పాటు భక్తులతో విశిష్ట పూజలందుకున్న బొజ్జ గణపయ్య ను శుక్రవారం ప్రత్యేక వాహనంలో గణపతిని ప్రతిష్టించి డప్పు చప్పుళ్ల మధ్య ఊరేగింపుగా వెళ్ళి,మహిళలు, యువకులు,చిన్నారులు,పెద్దలు నృత్యాలు చేస్తూ వీడ్కోలు పలికారు.దారి వెంట భక్తులు, మహిళలు గణనాథునికి మంగళ హారతులతో నీరాజనాలు పలికారు.అనంతరం బొజ్జ గణపయ్యను చెరువులో ఘనంగా నిమజ్జనం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బాల గణేష్ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

---

## 7న ఐఎఫ్టియు రాష్ట్ర స్థాయి సదస్సు

గోదావరిఖని, ప్రభాతవార్త:



ఈ నెల 7న హైదరాబాద్లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఐఎఫ్టియు రాష్ట్ర సదస్సును జరుగనుందని పెద్దపల్లి జిల్లా కాంట్రాక్టు కార్మికుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చిలుక శంకర్ తెలిపారు. ఎన్టీపీసీ టౌన్ షిప్లో సదస్సుకు సంబంధించిన పోస్టర్ను శుక్రవారం ఆవిష్కరించారు.కాంట్రాక్టు కార్మికుల సమస్యల పరిష్కారానికి ఈ సదస్సును నిర్వహించడం జరుగుతుందని, సదస్సును జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో నాయకులు పుట్ట స్వామి, గుండు రాజయ్య, దుర్గం రవీందర్, ఓ సుధాకర్, డి.నర్సయ్య, డి.సత్యం, చిరంజీవి, రాయమల్లమ్మ, పద్మ, కవిత, ఓదెమ్మ, సంధ్య, శంకరమ్మ, భాగ్య, స్వరూప, సూరమ్మ, కనకమ్మ తదితరులున్నారు.

## తారు రోడ్డుకు నిధులు మంజూరు

కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త:

మండలంలోని కూనారం నుంచి పెద్దరాతుపల్లి చెంచు కాలనీ వరకు తారు రోడ్డు నిర్మాణమునకు ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు రూపాయలు 10 కోట్లు ప్రభుత్వ నుంచి మంజూరు చేయించినట్లు మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ శుక్రవారం తెలిపారు. పెద్ద రాతి పెల్లి నుంచి కునారం వెళ్లేందుకు అడవితోపాటు, కొండలు ఉన్న కారణంగా గతంలో రెండు గ్రామాల ప్రజలు కాలినడకనే అడవి బాటన నడిచి వెళ్లి ఇబ్బంది పడే వారని అన్నారు. గతంలో ఈ రెండు గ్రామాల మధ్య రహదారి నిర్మాణం నకు సర్వే జరిగిన నిధులు మంజూరు కాలేదు అన్నారు. ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ప్రత్యేక శ్రద్ధ కనబరిచి పెద్ద రాతి పెల్లి నుంచి కునారం వరకు గిరిజన సంక్షేమ శాఖ ద్వారా తారు రోడ్డు కోసం 10 కోట్లు మంజూరు చేయించారు అన్నారు. త్వరలో రహదారి పనులు కూడా ప్రారంభమైతాయి అన్నారు. తారు రోడ్డు కుపది కోట్లు మంజూరు చేయడంతో పాటు అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తూ గ్రామాల డెవలప్మెంట్ కోసం ఎన్నో వందల కోట్ల నిధులు తీసుకొస్తున్న ఎమ్మెల్యేలకు గోపగోని సారయ్య గౌడ్ తో పాటు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గాజనవేనసదయ్య లు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రభుత్వం యూరియా సమస్యను వెంటనే తీర్చాలి

## మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్

*జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త,*

రాష్ట్ర ప్రభుత్వం యూరియా సమస్యను వెంటనే తీర్చాలని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పేర్కొన్నారుకొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ...రైతులు యూరియా కోసం ఇబ్బందులు పడుతున్నారని.. కేసీఆర్ ముఖ్యమంత్రి గా ఉన్న సమయంలో రైతులకు సకాలంలో ఎరువులు అందించమని, బిజెపి, కాంగ్రెస్ యూరియ విషయంలో డ్రామాలు, రైతులను అదొగతి, యూరియ లేకపోవడం వల్ల పొలాలు ఎర్రబాడుతున్నాయని, దిగుబడి తగ్గడం, చీడపిడల వల్ల నష్టపోతామని రైతుల గగ్గోలు.. యూరియ కొరత లేదని సీఎం, కృత్రిమ కొరత సృష్టిస్తున్నారని చెప్పడం.. నిజాలు తెలుసుకోవడానికి రావాలని... ఇటీవల మహబూబాబాద్ లో మహిళ లు యూరియ విషయంలో ఇబ్బందులు చూసాం.. యూరియ కోసం 8లక్షల 32 వేల మెట్రిక్ టన్నుల యూరియ కేటాయిస్తే 5 లక్షల మెట్రిక్ టన్నుల యూరియ కేటాయించడం.. ఇంకా 3 లక్షల మెట్రిక్ టన్నుల యూరియ కావాల్సింది.. నిమ్మకు నిరేతినట్టు ఉంది.. సీఎం, మంత్రులు అదే విదంగా ఉన్నారు.. ఆనాటి రోజులు తెచ్చారు.. యూరియ పోలీస్ పహర లో సరఫరా, చెప్పులు లైన్ లో..మంత్రి అడ్లురి లక్ష్మణ్ కుమార్ బాధ్యత లేదా మీకు.. గుడ్డి గుర్రాలకు పండ్లు తోముతున్నారా.. మేము ఉన్నపుడు ఎలా ఉంది.. వచ్చే సిజాన్ లో ఒక్క కిలో కటింగ్ లేకుండా ధాన్యం కొనుగోలు చేపట్టాలని పేర్కొన్నారు.. కల్వకుంట్ల విద్యాసాగర్ రావు మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 20నెలలు.. కామారెడ్డి పర్యటన లో కూడా ఇటీవల కేసీఆర్ గారిని తిట్టడం..తిట్టడమే పనిగా ఉంది.. పని చేసి చూపించు... ప్రజల సమస్యల పరిష్కారానికి చొరవ చూపండి.. స్వంత డబ్బా కొట్టుకోవడం బంద్ చేయండి.. కాళేశ్వరం విషయంలో గోష్ కమిషన్, సిబిఐ కు ఇవ్వడం మీ మంత్రులు కూడా సంతోషంగా లేరు.. ప్రజల తరపున హెచ్చరిస్తున్నాం.. అభివృద్ధి దిశలో పయనించు...దావ వసంత సురేష్ మాట్లాడుతూ...సీఎం ఓట్ల కు ముందు ఒక తిరుగా, తర్వాత ఒక తిరుగా అబద్దాల, అసమర్థ ముఖ్యమంత్రిగా ఉన్నారని.. కేసీఆర్ అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు కాళేశ్వరం నిర్మించారని, చెప్పలేనివి కూడా చేసిన ఘనత కేసీఆర్ గారిదని పేర్కొన్నారు..ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ కవిత గారి విషయంలో విలేఖరులు అడిగిన ప్రశ్నలకు..కవిత ని ఆడబిడ్డ గా గౌరవిస్తామని, కాళేశ్వరం విషయంలో హరీష్ రావు గారి పై ఆరోపణ విషయంలో ఖండించారు.. వారి విజ్ఞతకే వదిలేస్తున్నామని పేర్కొన్న కొప్పుల ఈశ్వర్ ఎమ్మెల్సీ కవిత కొన్ని రోజులు కేటీఆర్ పై, ఇప్పుడు హరీష్ రావు పై ఆరోపణలను ఖండించిన జిల్లా బి ఆర్ యస్ పార్టీ అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు ..కేసీఆర్ అంటేనే బి ఆర్ యస్ పార్టీ అని.. కేసీఆర్ ని కాదనుకొని వెళ్లిన వారి పరిస్థితి ఎలా ఉందొ అందరికి తెలుసు అని చెప్పారు..ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు దేవేందర్ నాయక్, సమిండ్ల వాణి శ్రీనివాస్,అవారి శివాకేసరి బాబు, పి ఏ సి ఎస్ అధ్యక్షులు మహిపాల్ రెడ్డి జగిత్యాల రూరల్, అర్బన్ అధ్యక్షులు ఆయిల్నేని ఆనంద్ రావు, తుమ్మ గంగాధర్, నీలి ప్రతాప్,కోటగిరి మోహన్,దావ సురేష్, జవ్వాజి ఆది రెడ్డి, హరీష్ కల్లూరి, ,చందా సాయి తదితరులు పాల్గొన్నారు



## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు లలో భాషోపాధ్యాయులకు తీవ్ర అన్యాయం పై ఆర్.యు.పి.పి నిరసన...

*జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త,*



రివైజ్డ్ లిస్ట్ ప్రకటించి భాషోపాధ్యాయులకు న్యాయం చేయాలి రాష్ట్ర శాఖా సహాధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్... 5 సెప్టెంబర్2025 శ్రీగురుపూజోత్సవం సంధర్భాన్ని పురస్కరించుకొని ప్రకటించిన జగిత్యాల జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డు ల ఎంపికలో తీవ్ర అన్యాయం జరిగిందని రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ తీవ్ర నిరసన వ్యక్తం చేస్తున్నట్లు రాష్ట్ర శాఖా సహాధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్ అన్నారు. జిల్లా స్థాయి లో గణితం లో4, ఆంగ్లం లో 8, ఫిజికల్ సైన్స్3, బయోసైన్స్3, ఇతరులకు43 మొత్తం61 ప్రకటించి తెలుగులో ఒక్కరికి మాత్రమే ఇచ్చి, హిందీలో ఒక్కరికి కూడా ఇవ్వకపోవడం పై మా సంఘం తీవ్ర అభ్యంతరం, నిరసన వ్యక్తం చేస్తుందని, తెలుగు హిందీలో అవార్డు లకు దరఖాస్తు చేసుకున్న దరఖాస్తు లను మండలాల నుండే జిల్లా విద్యాశాఖ రాకుండా, వచ్చిన వాటిని కూడా పక్కకు పెట్టించే విధంగా కుట్రలు జరిగినట్లు విశ్వసనీయంగా తెలిసినదని, 61 అవార్డు లు ఇచ్చిన నేపథ్యంలో ఇంకో నాలుగైదు పెంచి తెలుగులో 2, హిందీలో3 ప్రకటించినా భాగుండేదని మా సంఘం భావిస్తుందని, ఆదివారం అవార్డుల ప్రదానోత్సవం ఉన్న నేపథ్యంలో ఇప్పటికైనా అవకాశం వుంటే తెలుగు లో2, హిందీలో3 ప్రకటించాలని, భాషోపాధ్యాయులకు జరిగిన అన్యాయానికి మా సంఘ పక్షాన తీవ్ర నిరసన తెలియజేస్తూ అవకాశం వుంటే ఇప్పటికైనా న్యాయం చేయాలని సంఘ పక్షాన జిల్లా కలెక్టర్ కు, జిల్లా విద్యాశాఖాధికారికి వినతి పత్రం సమర్పించినట్లు స్వామి యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమం లో జిల్లా శాఖ అధ్యక్ష ప్రధానకార్యదర్శులు కటుకం నరేందర్, చంద సత్యనారాయణ,దండె రాజేందర్, అన్యారంబట్ల సూర్య నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## గణనాథులకు వీడ్కోలు గోదావరిఖనిలో ఘనంగా నిమజ్జన వేడుకలు

*గోదావరిఖని, ప్రభాతవార్త.*

గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో తొమ్మిది రోజులు పూజలందుకున్న గణనాథులకు శుక్రవారం నిమజ్జనం చేశారు. గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలో గణేష్ నిమజ్జన వేడుకలు ఘనంగా జరిగాయి. ఉదయాన్నే ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రత్యేకంగా అలకరించిన వాహనంలో శోభయాత్ర చేపట్టారు. గణనాథుల శోభయాత్రలో పారిశ్రామిక ప్రాంతం మారుమోగింది. రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయం ఆవరణలో ప్రతిష్ఠించిన గణనాథునికి అదనపు కలెక్టర్, ఇన్ఛార్జి కమిషనర్ జే.అరుణశ్రీ ప్రత్యేక పూజలు నిర్వహించి వీడ్కోలు పలికారు. ప్రధాన చౌరస్తా వద్ద స్వాగత ద్వారం ఏర్పాటు చేసి అక్కడి నుంచి గంగానగర్‌లోని గోదావరిఖని గణనాథులను తరలించి, నిమజ్జనం చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు చేపట్టారు.





# చొప్పదండి వార్త



## ఘనంగా సామూహిక నిమజ్జన ఉత్సవం

*చొప్పదండి ప్రభాతవార్త,*

పట్టణంలో కొలువై నవారాత్రులు పూర్తి చేసుకున్న గణ నాథులకు హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికారు ఈ



సందర్భంగా గత 12 సంవత్సరలుగా హిందూ సంస్కృతి సాంప్రదాయలను కాపాడే విధంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఈ కార్యక్రమానికి విచ్చేసి, విజయవంతానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి పేరు పేరున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ అధ్యక్షుడు పడకంటి క్రిష్ణ, వ్యవస్థా ప్రముఖ్ చేపూరి సత్యనారాయణ, హిందూ ఉత్సవ సమితి అధ్యక్షుడు ఎన్నం మునీందర్ నాయకులు కటుకం మల్లిఖార్జున్, మోలుమూరి రమేష్, దండే సత్యానందం, దండే మహేష్, సంగ నరేష్, గుండేటి శివ శంకర్, అనుకారి సాయికృష్ణ, చల్ల అనూష్, చిలుకునూరి మహేష్, గంగు సంపత్, జాగిరి రాజేందర్, హనుమాన్ భజన మండలి సభ్యులు చీకట్ల లచ్చయ్య, దండే రవీందర్, వడ్లూరి సుధాకర్, గడ్డం రమేష్, దుంపేటి కొండయ్య, స్వర్గం మహేష్ పాల్గొన్నారు.

## మీనాక్షి లో మెగా ఉచిత ఫిజియోథెరపీ శిబిరం

### డాక్టర్ ఆర్ చంద్రకళ

*కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త,*

నగరంలోని మీనాక్షి మల్టీ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో మెగా ఉచిత ఫిజియోథెరపీ శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ఫిజియోథెరపీ



వైద్యులు డాక్టర్ ఆర్ చంద్రకళ తెలిపారు ఈ మేరకు ఈనెల 6 నుండి 7వ తేదీ వరకు ఉచితంగా విజేతరసి నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు ప్రత్యేకంగా మహిళలకు తెరపి వైద్యం ఉంటుందని తెలిపారు పక్షవాతం మెడ నొప్పులు వెన్నెముక నొప్పులు భుజము మోచేతి నొప్పులు తదితర వాటిపై ఫిజియోథెరపీ సేవలు అందిస్తామని తెలిపారు ఈ ఉచిత వైద్య సేవలను వినియోగించుకోవాలని కోరారు

## ఘనంగా కోదండరాం జన్మదిన వేడుకలు

*ఓదెల, ప్రభాతవార్త:*

ఓదెల మండల కేంద్రంలో తెలంగాణ ఉద్యమనాయకుడు ప్రొఫెసర్ కోదండరాం జన్మ దిన వేడుకలను తెలంగాణ ఉద్యమకారుల ఫోరం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా పలువురు ఉద్యమకారులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని సబ్బండ వర్గాలను ఏకం చేసిన గొప్ప ఉద్యమకారుడు కోదండరాం అని అయన చేసిన పోరాటాలను గుర్తు చేసుకుంటూ ఆనాడు ఆయన పిలుపుమేరకు పోరాడిన తీరు గుర్తు చేసుకుంటూ ఉద్యమకారులు కన్నీటి పర్యంతం అయ్యారు కోదండరాం భవిష్యత్తు లో ఉద్యమకారులకు భరోసాగా నిలబడాలని , తెలంగాణ ఉద్యమ కారులకు ప్రభుత్వం నాయ్యం చేయాలని కోరారుఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆర్ఎంపి పిఎంపి జిల్లా అధ్యక్షులు ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి తెలంగాణ ఉద్యమకారుల జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర కోఆర్డినేటర్ చర్లపల్లి సురేష్ గౌడ్ గ్రామ అధ్యక్షులు కందుల అశోక్ పటేల్ గట్టు సమ్మయ్య గడిగొప్పుల సంతోష్ వాసం రమేష్ నూతి శంకర్ నేదురు మల్లేష్ గుండేటి సాయిలు తిరుపతి రామినేని కుమారస్వామి ఇట్ట వేనా ఎల్లయ్య వేల్పుల కుమార్ యాదవ్ ఎంబడి కొమురయ్య తదితర ఉద్యమకారులు పాల్గొన్నారు

# పేదలకు మేలు చేసేలా సంస్కరణలు తీసుకొస్తున్న మోడీ

**-బీజేపీ జిల్లా కార్యదర్శి నంద్యాడపు వెంకటేష్**

రుద్రంగి ప్రభాతవార్త:



రుద్రంగి మండల కేంద్రంలో శుక్రవారం బిజెపి జిల్లా కార్యదర్శి నంద్యాడపు వెంకటేశ్ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం జిఎస్టి తగ్గించినందుకు భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలభిషేకం చేయడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి జిల్లా కార్యదర్శి నంద్యాడపు వెంకటేష్ మాట్లాడుతూ గణపతి దసరా దీపావళి పండుగల.. నరేంద్ర మోడీ కానుకగా దేశ ప్రజలందరికీ జీఎస్టీ తగ్గింపు చేయడం చాలా శుభ పరిణామం, దేశంలో నరేంద్ర మోడీ 2014 అధికారంలోకి వచ్చిన తర్వాత అంత్యోదయ లక్ష ్యంతో పని చేస్తూ పేద ప్రజల మన్ననాలు పొందుతు మూడోసారి అధికారంలోకి రావడం, వచ్చిన తర్వాత నరేంద్ర మోడీ దేశ ప్రజలందరికీ నిత్యవసర వస్తువులపై జిఎస్టి 18శాతం ఉన్న జిఎస్టిని 5శాతం శాతానికి తగ్గించడం, అలాగే ఆరోగ్య, జీవిత భీమా పై పూర్తి గా జిఎస్టి ని రద్దు చేయడం, పిల్లల చదువులకు సంబంధించిన వస్తువులపై పూర్తీ గా రద్దు చేయడం, ఎలక్ట్రిక్ వాహనాలు దానిపై జిఎస్టిని తగ్గించే సంస్కరణాలు తీసుకురావడం దేశ ప్రజలందరికీ పండుగ వాతావరణం అని ,రేపటి రోజున పెట్రోల్ డీజిల్ రేట్లు కూడా ధరలు తగ్గే అవకాశం చాలా ఉన్నదని దీనిని పూర్తి స్థాయి లో ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలనీ, 2047 కల్లా ప్రపంచంలో అభివృద్ధి చెందిన దేశాలలో నెంబర్ వన్ దేశంగా భారత్ ను మార్చడంలో ఈ సంస్కరణాలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు, బీజేపీ ప్రజల పక్షపాతి అని, రాబోయే 15 సంవత్సరాలు నరేంద్రమోడీ దేశ ప్రజలకు సేవ చేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు పడాల గణేష్,మీసల రవీందర్, పెద్ది శ్రావణ్, గడ్డం రవీందర్,గోసికొండ నవీన్, బొబ్బిలి నితీష్, గోపరావేణి యస్వంత్,బొబ్బిలి జగదీష్ నాయిని వంశీ, కంటే నరేష్,ఎల్లల రమేష్ రెడ్డి,లక్కకుల హర్షవర్ధన్, కాసోజీ మణిదీప్ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో మోదీ చిత్రపటానికి పాలాభిషేకం



వేములవాడ టౌన్ ప్రభాతవార్త:

మధ్యతరగతి కుటుంబాలను దృష్టిలో ఉంచుకొని నిత్యావసర, ఎలక్ట్రికల్, వంట సామాగ్రి తదితర వస్తువులపై జీఎస్టీ తగ్గించిన నిర్ణయాన్ని స్వాగతిస్తూ, బీజేపీ పట్టణ శాఖ అధ్యక్షుడు రాపల్లి శ్రీధర్ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ,"కాంగ్రెస్ ప్రభుత్వం ఎలాంటి సిగ్గు ఎగ్గు లేకుండా కేంద్ర నిధులతో నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు, రేషన్ బియ్యం తమదేనని ప్రచారం చేయడం సిగ్గుచేటు. మధ్యతరగతి కుటుంబాల భారం తగ్గించి, దేశీయ వస్తువుల వినియోగాన్ని ప్రోత్సహించేలా జీఎస్టీ తగ్గించిన మోదీ నిర్ణయం అభినందనీయం" అన్నారు. ప్రతాప రామకృష్ణ మాట్లాడుతూ ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత్‌లో, ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని జీఎస్టీ తగ్గించడం మోదీ దూరదృష్టి నాయకత్వానికి నిదర్శనం" అన్నారు. ఈ కార్యక్రమంలో రేగుల మల్లికార్జున్, పిస్నింటి హన్మండ్లు , వాసం మల్లేశం యాదవ్, మెరుగు లక్ష ్మణ్, కటకం శ్రీనివాస్, డాక్టర్ వెంకన్న, జవ్వాజీ రాజశేఖర్, నాంపల్లి పరుశురాములు, శేఖర్ బాబు, వివేక్ రెడ్డి, సాయి, రేగుల శ్రీకాంత్, సత్యం, గుడిసె మనోజ్, రాధిక మరియు పలువురు నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ నిర్ణయం పై హర్షం వ్యక్తం చేసిన రూరల్ బిజెపి నాయకులు

మోడీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించిన నాయకులు

వేములవాడ రూరల్ ప్రభాతవార్త:



దేశంలో పేద ప్రజలకు అనుకూలంగా జీఎస్టీ భారాన్ని తగ్గిస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తూ వేములవాడ మండల కేంద్రంలోని కోరుట్ల బస్టాండులో వేములవాడ రూరల్ మండల బిజెపి అధ్యక్షులు బూరుగుపల్లి పరమేష్ ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోదీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత ఆర్థిక వ్యవస్థ ప్రపంచంలో అగ్రస్థానానికి అడుగులు వేస్తున్న ఈ తరుణంలో అగ్రరాజ్యమైన అమెరికా భారత దేశ ఎదుగుదలను ఓర్వక భారత దిగుమతులపై పన్ను శాతం పెంచిందని అన్నారు. దేశంలో ఆర్థిక వ్యవస్థను చిన్నబిన్నం చేస్తున్న పరిస్థితుల్లో కూడా నరేంద్ర మోడీ ప్రభుత్వం పేద మరియు మధ్యతరగతి ప్రజల శ్రేయస్సు కోసం జీఎస్టీ పన్నును మరింత తక్కువ చేయడం శుభ పరిణామం అన్నారు అదేవిధంగా దేశ ప్రజలు స్వదేశీ వస్తూ వినియోగం చేయాలని తద్వారా దేశ ఆర్థిక వ్యవస్థ మరింత బలపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రూరల్ మండల అధికార ప్రతినిధి సుంకరి నరేందర్ ప్రధాన కార్యదర్శి తోట శేఖర్ వనపర్తి పరశురాములుమండల ఉపాధ్యక్షులు లింగంపల్లి కుంటయ్య కార్యదర్శులు మంద రాజేందర్ శక్తి కేంద్రం ఇంచార్జ్ ఉప్పుల గౌతమ్ చింతకుంట గౌతమ్ బూత్ అధ్యక్షులు ఆది జలంధర్,సింగర వేణి హరీష్, చొప్పరి కరుణాకర్ ,ముష్కం సంజీవ్ సీనియర్ నాయకులు ఆవునూరి తిరుపతి, గుండెల్లి వేణుగోపాల్ ,జంగిటి శ్రీనివాస్, దుద్దేటి వర్ధన్, మందా నిశాంత్, జయారపు పవన్ తదితరులు పాల్గొన్నారు

# ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

చందుర్తి, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త:



ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని చందుర్తి మండలం నుండి ఇద్దరూ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులను అందుకున్నారు, చందుర్తి మండలంలోని ఎన్గల్ ప్రాథమిక పాఠశాల అతను ఉపాధ్యాయులు గుర్రం కృష్ణారెడ్డి, సనుగుల ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు నాతరి నాగమణి శుక్రవారం రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఆడిటోరియంలో వేములవాడ శాసన సభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, జిల్లా విద్యాధికారి చేతుల మీదుగా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులను అందుకున్నారు, ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ నేటి సమాజ నిర్మాతలు, విద్యార్థుల భవిష్యత్తును తీర్చి దిద్దే వారే ఉపాధ్యాయులని, విజ్ఞాన కాంతులను పంచి గొప్ప వారిగా మలిచి సమాజానికి అందిస్తారని ఒక డాక్టర్ మరో డాక్టర్ ని తయారు చేయలేడు కాని ఒక ఉపాధ్యాయుడు మరో ఉపాద్యా యున్ని తయారు చేస్తా డన్నారు, ఉపాద్యాయులు లేని సమాజం చీకటితో సమానం అని అన్నారు. ఉత్తమ ఉపా ధ్యాయ అవార్డులు అందుకున్న ఉపాధ్యా యులను ఉపాధ్యాయ సంఘాల నాయకులు, మండల ఉపాధ్యాయులు అభినందించారు.

# వేములవాడ వార్త

# ఒకే ఊరు నుంచి ఇద్దరు ఉపాధ్యాయులకు జిల్లా స్థాయి అవార్డు

**-ఉపాధ్యాయ దినోత్సవం రోజు ప్రత్యేకత చాటుకున్న కొలనూర్**

ప్రభాతవార్త కొనరావుపేట:





జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం రోజున రాజన్న సిరిసిల్ల జిల్లాలోని కొనరావుపేట మండలం కొలనూర్ గ్రామం ప్రత్యేకతను చాటుకుంది.ఒక్క ఊరు నుంచే ఫిజికల్ సైన్స్ (స్కూల్ అసిస్టెంట్ ) టీచర్ నూగురి దేవేందర్ , ఎస్ జి టి గా విధులు నిర్వహిస్తున్న గుండమనేని మహేందర్ రావులు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికయ్యారు.జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం మీటింగ్ హాల్ లో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందు కున్నారు. 2025-26 విద్యా సంవత్సరంకు గానూ జిల్లా మొత్తంలో 17 మంది ఉపాధ్యాయులే ఉత్తమ టీచర్లుగా ఎంపికవ్వగా , ఇద్దరూ ఒకే ఊరికి చెందిన వారు కావడం విశేషం.జిల్లా బెస్ట్ టీచర్లు గా పురస్కారం అందుకున్న దేవేందర్ , మహేందర్ రావు లను గ్రామ ప్రజలు అభినందించారు.

# జిఎస్టి తగ్గించిన కేంద్ర ప్రభుత్వం

సంబరాలు నిర్వహించిన వేములవాడ అర్బన్ బిజెపి కార్యకర్తలు

వేములవాడ రూరల్ ప్రభాతవార్త:



వేములవాడ నంది కమాన్ చౌరస్తాలో అర్బన్ మండల బిజెపి ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి జిఎస్టి తగ్గించిన సందర్భంగా పాలాభిషేకం నిర్వహించారుఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షులు బుర్ర శేఖర్ గౌడ్ మాట్లాడుతూ పేద ప్రజల గురించి దేశ అభ్యున్నతి గురించి ఆలోచించే పార్టీ భారతీయ జనతా పార్టీ అని అన్నారు. జీఎస్టీ తగ్గించడం వల్ల పేద ప్రజలకు లాభం జరుగుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు చింతపల్లి వెంకటేశ్వరరావు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మోహన్ రావు జింక అనిల్ ప్రధాన కార్యదర్శి నర్సింగోజు శంకర్ ఉపాధ్యక్షులు ఎరుగోక్కుల రమేష్ కిసాన్ మోర్చా అధ్యక్షులు గోనే భాస్కర్ సీనియర్ నాయకులు గుండెకర్ల లక్ష ్మణ్ చల్ల నరసయ్య తదితరులు పాల్గొన్నారు కార్యదర్శి కొలనూరు సంజీవరెడ్డి అధికార ప్రతినిధి కర్రె పవన్ బూత్ అధ్యక్షులు పోచంపల్లి భాను కంసాని రాము నాయకులు బియ్యాల మధు రావు చొక్కాల ప్రశాంత్ గొడుగు మహేష్ దామోదర్ రెడ్డి లక్ష్మారెడ్డి రాములు రమణారెడ్డి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# ఘనంగా గణేష్ నిమజ్జనం

చందుర్తి సెప్టెంబర్ 5 ప్రభాతవార్త:

చందుర్తి మండలంలో గణేష్ నిమజ్జనం శుక్రవారం రాత్రి ఘనంగా జరిగింది, నవరాత్రి ఉత్సవాలలో పురస్కరించుకొని ప్రతిరోజు విగ్నేశ్వరుడికి పూజలు నిర్వహించి గణేషుడిని ట్రాక్టర్ లో డిజె సౌండ్స్, డప్పు చప్పుల మధ్య గ్రామాల్లో ఊరేగించారు, ఈ సందర్భంగా విగ్నేశ్వరుడికి మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికి టెంకాయలు కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు, మండలంలో గురువారం కొన్ని వినాయకులు నిమజ్జనం చేయగా శుక్రవారం మరికొన్ని నిమజ్జనం చేశారు, శనివారం కూడా నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు, గణేష్ నిమజ్జన కార్యక్రమంతో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

# ఆంధ్రప్రదేశ్ లో ఇస్తున్నట్లుగా తెలంగాణలో పెన్షన్లు పెంచి ఇవ్వాలి

**పెన్షన్లు పెంచకుంటే రాష్ట్ర ప్రభుత్వంపై ఉద్యమిస్తాం**
**ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ**

**మానకొండూర్: ప్రభాతవార్త:**

వికలాంగులు,వృద్ధులు,వితంతువులు,ఒంటరి మహిళల పెన్షన్లు పెంచకుంటే ఉద్యమం తీవ్రతరం చేస్తామని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. వికలాంగులు, చేయూత పెన్షన్ దారుల మానకొండూర్ నియోజకవర్గ సన్నాహక సమావేశం మానకొండూర్ మండలం ముంజంపల్లి లోని కెవిఎస్ఆర్ ఫంక్షన్ హాల్లో శుక్రవారం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మందకృష్ణ మాదిగ మాట్లాడుతూ...వికలాంగుల పెన్షన్ రూ.6 వేలకు పెంచాలని, వృద్ధులు,వితంతువులు,ఒంటరి మహిళలు, చేనేత,గీత,బీడి కార్మికులకు డయాలసీస్ రోగులకు రూ. 4 వేలకు పెంచాలని,కండరాల క్షీణత కలిగిన వారికి రూ.15 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పెన్షన్ దారులను పట్టించుకుని పెన్షన్ లు పెంచాలని, లేని యెడల ఈ నెల 12న జిల్లా కలెక్టరేట్ దిగ్బంధం చేస్తామని మంద కృష్ణ హెచ్చరించారు.పెన్షన్ లు పెంచాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 20న హైదరాబాద్,విజయవాడ హైవేను బంద్ చేస్తామని తెలిపారు..ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్ పెంచారని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ లో ఇస్తున్నట్లుగా తెలంగాణలో పెన్షన్ లు పెంచి ఇవ్వాలని



డిమాండ్ చేశారు. గతంలో ఆరోగ్యశ్రీ కార్డుల కోసం పోరాటం చేసి సాధించుకున్నామని,రేషన్ బియ్యం 4 కిలోల నుండి 6 కిలోలు పెంచాలని పోరాటం చేసి సాధించుకున్నామని కృష్ణ మాదిగ తెలిపారు.ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకుని పెన్షన్ లు పెంచాలని,లేదంటే పోరాటం ఉధృతం చేస్తామని హెచ్చరించారు.సమావేశంలోఎమ్మార్పీఎస్,విహెచ్పీఎస్ నాయకులు బోయిని కొమురయ్య,గోపాల్,కౌసల్య,జగ్గారెడ్డి,ఎల్కపల్లి పోలు,కనకం అంజిబాబు,రాజు,మధు,సంపత్,ఐలయ్య,స్వరూప,సుమన్,కుమార్ యాదవ్ ,కార్యకర్తలు,నియోజకవర్గంలోని వికలాంగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

---

# మంథని వార్త



## రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న భరత్‌రెడ్డి

**మంథని,ప్రభాతవార:**




రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయునిగా నమంథని పట్టణానికి చెందిన గీట్ల భరత్ రెడ్డి శుక్రవారం ప్రభుత్వం ద్వారా అవార్డును అనుకున్నారు. విద్యాశాఖ కమిషనర్ దేవసేన హైదరాబాద్ లోని శిల్పకళా వేదికలో అవార్డు ప్రశంసా పత్రాన్ని భరత్ రెడ్డి కి అందజేశారు.మంథని బాలికల ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ మ్యాథ్స్ గా పనిచేస్తున్న భరత్‌రెడ్డి రాష్ట్రస్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపిక కావడం పట్ల పాఠశాల సహచర ఉపాధ్యాయులు భరత్ రెడ్డిని అభినందించారు. అదేవిధంగా విద్యార్థిని, విద్యార్థులు, మంథని ప్రజానికం హర్షం వ్యక్తం చేశారు.

---

# దేశ ప్రజల ఆత్మగౌరవం దెబ్బతింటున్నా నోరు మెదపని మోడీ

**సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు బిఎస్.వీరయ్య**

**గోదావరిఖని, ప్రభాతవార్త:**



ట్రంపు బరితెగించి మాట్లాడుతున్న...దేశ ప్రజల ఆత్మగౌరవం దెబ్బతింటున్నా ప్రధాని మోడీ నోరు మెదపడం లేదని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు బిఎస్.వీరయ్య అన్నారు. శుక్రవారం గోదావరిఖని శ్రామిక భవన్‌లో సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతి సందర్భంగా సిపిఎం పెద్దపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో భారత ప్రయోజనాలపై ట్రంప్‌దాడి-భారత ప్రభుత్వ వైఖరి అనే అంశంపై నిర్వహించిన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. దేశంలో ప్రజల సమస్యలు పరిష్కరించడంలో మోడీ ప్రభుత్వం విఫలమైందని అన్నారు.నిత్యవసర సరుకుల ధరలు పెరుగుతున్నాయని, విద్యా, వైద్యం ఖర్చులు భరించలేకుంటున్నాయని, కులం పేరుతో, మతం పేరుతో దాడులు పెరుగుతున్నాయని అన్నారు. రైతులకు ఎరువులు సరఫరా చేయడంలోనూ విఫలమైందని అన్నారు.మన దేశ ప్రయోజనాలను కాపాడుకోవడానికి,రాజ్యాంగాన్ని,మౌలిక విలువలను కాపాడుకుందామని,అందుకోసం పెద్దపల్లి జిల్లా ప్రజానీకం కదలాలని, ఉద్యమ బాట పట్టాలని సిపిఎం పక్షాన పిలుపునిచ్చారు.సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు ఎ. మహేశ్వరీ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వై.యాకయ్య, కార్యదర్శి వర్గ సభ్యులు వేల్పుల కుమారస్వామి, జిల్లా కమిటీ సభ్యులు జి.జ్యోతి,ఎన్.బిక్షపతి,బూడిద గణేష్,దొమ్మేటి కొమరయ్య,నాయకులు గీట్ల లక్ష్మారెడ్డి,రాజయ్య, సతీష్, మల్లయ్య, దీప, రజియా సుల్తానా, మంజుల, రమా, ఫైముద, కృష్ణ కుమారి, ఫర్వీన్, రాధ, స్వరూప, లక్ష్మి, ఆరెపల్లి రాజమౌళి, సందీప్, సురేష్, శివరాంరెడ్డి, గోపాల్ తదితరులున్నారు.

---

# అత్యాధునిక వైద్య సేవలు

**క్లిష్టమైన ఆపరేషన్లు అందిస్తున్న పెద్దపల్లి జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.కె.శ్రీధర్**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో,ప్రభాతవార్త:**





పెద్దపల్లి జిల్లా ఆసుపత్రి అత్యాధునిక వైద్య సేవలు..క్లిష్టమైన ఆపరేషన్లు చేయడం జరుగుతుందని సూపరింటెండెంట్ డాక్టర్ కె.శ్రీధర్ తెలిపారు. గోపయ్య పల్లి గ్రామానికి చెందిన దుర్గం మహేందర్ అనే ప్లంబర్ కార్మికుడు ప్లంబింగ్ పని చేస్తూ కట్టర్ వల్ల అతని ఎడమ పాదం తెగిపోయి, లోపల నరాలు కూడా తెగి మొత్తం పాదం నుజ్జు నుజ్జు అవడంజరిగింది.వెంటనే అతనిని పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకు రావడం జరిగింది. ఇలాంటి గాయం చాలా జటిలం, శస్త్ర చికిత్స చేయడం కూడా చాలా రిస్క్ తో కూడుకున్నదని,అయినప్పటికి ఎముకల వైద్యనిపుణులు అయినా డాక్టర్ కె.శ్రీనివాస్‌రెడ్డి త్వరగా స్పందించి ఆ పేషెంట్ కు తెగిన నరాలను అతికించి,విరిగిన ఎముకలను కూడా అతికించడం జరిగిందని,ఇలాంటి అరుదైన, కష్టమైన ఆపరేషన్‌ను పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో చేయడం జరిగిందని తెలిపారు.పెద్దపల్లి ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రిలోని సేవలను వినియోగించుకోవాలని ఆస్పత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ కె.శ్రీధర్ తెలిపారు.అలాగే అరుదైన శస్త్రచికిత్స చేసిన డాక్టర్ కె.శ్రీనివాస్‌రెడ్డి, డాక్టర్ కృష్ణ వేణిల వైద్యబృందాన్ని అభినందించారు.

---

# జ్యూట్ బ్యాగుల వాడకాన్ని ప్రోత్సహించడం అవసరం

**గోదావరిఖని, ప్రభాతవార్త:**

పర్యావరణ పరిరక్షణకు జ్యూట్ బ్యాగుల వాడకాన్ని ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని సదాశయ ఫౌండేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి సీహెచ్ లింగమూర్తి, జిల్లా గౌరవ అధ్యక్షులు లగిశెట్టి చంద్రమౌళి, ప్రచార కార్యదర్శి కెఎస్.వాసు అన్నారు.గోదావరిఖని కల్యాణ్ నగర్‌లోని శ్రీనిధి టవర్స్ అపార్ట్మెంట్లో శుక్రవారం గణేష్ నవరాత్రుల ఉత్సవాల ముగింపు సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో, ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు సానా రామకృష్ణారెడ్డి సహకారంతో అపార్ట్మెంట్‌లోని కుటుంబాలకు జ్యూట్ బ్యాగులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా నేత్ర, అవయవ, శరీర దానాలపై సదాశయ ఫౌండేషన్ చేస్తున్న కృషిని వివరించడంతోపాటు అవయవదనాల ఆవశ్యకతపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా అపార్ట్మెంట్ అధ్యక్షులు లగిశెట్టి చంద్రమౌళి ఆధ్వర్యంలో అపార్ట్మెంట్ కమిటి ప్రతినిధులను సత్కరించారు. పిల్లలు, మహిళలు భక్తి శ్రద్ధలతో నృత్యాలు



చేస్తూ గణనాథుని శోభాయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీనిధి టవర్స్ గౌరవాధ్యక్షులు విశ్వనాథం, సలహాదారులు విజయ్ కుమార్ గౌడ్, వెంకటేశ్వర్లు అధ్యక్షులు లగిశెట్టి చంద్రమౌళి,కార్యదర్శి రామచంద్రం, కోశాధికారి నాగరాజు, కమిటీ సభ్యులు,శ్రీనిధి టవర్స్ వినాయక చవితి ఉత్సవ కమిటీ సభ్యులు శ్రీనివాస్,బ్రహ్మాచారి,సమ్మయ్య, స్వామి, సత్తయ్య, సురేందర్ తిరుపతి రెడ్డి, కోటేశ్వర్, దేవదర్శన్ రెడ్డి, సత్తయ్య, రామ్మూర్తి, రంగజ్యోతి, స్వరూప, సునీత, సుమతి, శ్రీలత తదితరులు పాల్గొన్నారు .

---

# ఓదెలలో ఘనంగా గణేష్ నిమజ్జనం

**ఓదెల, ప్రభాతవార్త:**

ఓదెల మండల కేంద్రంతోపాటు వివిధ గ్రామాలలో వినాయక మండపాల్లో అలాగే పెద్దపల్లి జిల్లాలోని అతిపెద్ద శైవ క్షేత్రమైన ఓదెల శ్రీ మల్లికార్జున స్వామి ఆలయంలో గత తొమ్మిది రోజులుగా దీప, ధూప, నైవేద్యాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా పూజలు అందుకున్న గణనాథులు శుక్రవారం మండపాల నిర్మాణ కమిటీ ఆధ్వర్యంలో మహిళలు యువకులు గణనాథులను శోభయాత్రలతో ప్రధాన రహదారుల వెంట మహిళలు కోలాటాల ఆటపాటలతో,యువకులు గణపతి బొప్పా మోరియా అని గణపతి పేరు మార్మోగినది గణపతులను గంగమ్మ ఒడిలో చేర్చారు గణపతి నిమర్జనం సందర్భంగా శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయంలో తొమ్మిది రోజులు పూజలు అందుకున్న గణపతిని ఈవో బి సదయ్య, ఆలయ జూనియర్ అసిస్టెంట్ ముద్దసాని కుమారస్వామి సిబ్బందితో కలిసి గణపతిని నిమజ్జనం చేశారు వివిధ గ్రామాలలో గణనాథులను నిమజ్జనం చేసి పోయిరా గణపతి పోయిరా గణపతి అని వీడ్కోలు పలికారు ఈ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ



సంఘటనలు జరగకుండా పోత్కపల్లి ఎస్సై దీకొండ రమేష్ పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

---

# గోదావరిఖనిలో ఘనంగా నిమజ్జన వేడుకలు

**గోదావరిఖని, ప్రభాతవార్త.**

గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో తొమ్మిది రోజులు పూజలందుకున్న గణనాథులకు శుక్రవారం నిమజ్జనం చేశారు.గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలో గణేష్ నిమజ్జన వేడుకలు ఘనంగా జరిగాయి.ఉదయాన్నే ప్రత్యేకపూజలు నిర్వహించి,ప్రత్యేకంగా అలకరించిన వాహనంలో శోభయాత్ర చేపట్టారు. గణనాథుల శోభయాత్రలో పారిశ్రామిక ప్రాంతం మారుమోగింది. రామగుండం నగరపాలకసంస్థ కార్యాలయం ఆవరణలో ప్రతిష్టించిన గణనాథునికి అదనపు కలెక్టర్,ఇన్‌ఛార్జి కమిషనర్ జే.అరుణశ్రీ ప్రత్యేక పూజలు నిర్వహించి వీడ్కోలు పలికారు.ప్రధాన చౌరస్తా వద్ద స్వాగత ద్వారంఏర్పాటు చేసి అక్కడి నుంచి గంగానగర్‌లోని గోదావరిఖని గణనాథులను తరలించి, నిమజ్జనం చేశారు.

# ఘనంగా గణనాథుడి నవరాత్రి ఉత్సవాలు

**–జై బోలో గణేష్ మహరాజ్ కి జై అంటూ**

**మారుమోగిన గణేశుని మండపాలు**

**ఎండపల్లి,ప్రభాత వార్త:**

మండల వ్యాప్తంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు, అదేవిధంగా మండలంలోని పలు కాలనీల్లో యువత, భక్తులు, కుల సంఘాల,ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణేశుని కళ్యాణ మండపాలు భక్తులతో కిటకిటలాడాయి, అక్కడక్కడ ప్రజా ప్రతినిధులు గణనాధుని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు,అలాగే గుల్లకోటలోని పలు కాలనీలతో పాటు పోచమ్మ వాడ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు,చేసిన గణేశుని కళ్యాణ మండపం భక్తులతో హోరెత్తింది, అర్చకుల శాస్త్రోక్త ,వేదమంత్రాలు నడుమ భక్తులు స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు, అనంతరం భక్తులకు నిర్వాహకులు స్వామివారి ప్రసాదం అందజేశారు, దానిలో భాగంగా శుక్రవారం స్వామి వారి సన్నిధిలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమానికి భక్తులు భారీగా తరలివచ్చి గణనాథుని నవరాత్రి ఉత్సవాల్లో పాలుపంచుకున్నారు ఈ సందర్భంగా విగ్రహ దాత బాయిగారి నవీన్ కుటుంబ సభ్యులకు, అన్న ప్రసాద వితరణ కార్యక్రమం దాత ఒజ్జెల మహేష్ కుటుంబ సభ్యులకు అలాగే గణేష్



నవరాత్రి ఉత్సవాల్లో పాలుపంచుకున్న పోచమ్మ వాడ యూత్ సభ్యులకి, గుల్లకోట గ్రామంలో పలు కాలనీలో గణేష్ మండపాలు ఏర్పాటుచేసిన నిర్వాహకులకి భక్తులకి ఆ స్వామివారి ఆశీస్సులు ఉండాలని ప్రజలు కోరుకుంటున్నారు, కాగా సాయంత్రం నిర్వాహకులు నిమజ్జనానికి ఏర్పాట్లు చేసుకుని, సంగీత వాయిద్యాలతో డీజే చప్పుల్లతో,భక్తులకు కేరింతల నడుమ, స్వామివారి శోభాయాత్రలో, యువత నృత్యాలతో శాంతియుతంగా, స్వామివారినీ గంగమ్మ ఒడికి సాగనంపారు,కాగా మండలంలో అక్కడక్కడ కొన్ని గ్రామాల్లో 11 వ రోజున కూడా నిమజ్జనం జరిగే అవకాశాలు ఉన్నాయి.

## వైభవంగా గణనాథుల నిమజ్జనం



**గొల్లపల్లి, ప్రభాతవార్త :**

వినాయక చవితి పర్వదినం సందర్భంగా మండలం లో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాలకు తొమ్మిది రోజుల పాటు ప్రత్యేకంగా పూజలు నిర్వహించి శుక్రవారం వైభవంగా నిమజ్జనం చేశారు.విగ్రహాలను ఉత్సవ కమిటీవారు యువకుల కేరింతల నడుమ బాణసంచా పేల్చుకుంటూ వివిధ గ్రామాల సమీపాల్లోని చెరువుల్లో నిమజ్జనం చేశారు.ప్రత్యేకంగా అలంకరించిన వాహనాల్లో ఆది దేవుడి విగ్రహాలను ఉంచి శోభాయాత్ర చేపట్టారు. యువకులు డప్పు చప్పుల్లతో పాటు డీజే చప్పుల్ల మధ్య మహిళలు,యువతులు కోలాటాలు ఆడుతూ యువకులు నృత్యాలు చేస్తూ సందడి చేశారు చిన్నారులు చేసిన నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి.తొమ్మిది రోజులపాటు పూజలందుకున్న లడ్డు ప్రసాదాన్ని భక్తులకు అందజేశారు.ఈ నెల 7 వ తేదీన చంద్రగ్రహణం ఉండటంతో మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో గణపతులను శుక్ర,శనివారాలలో నిమర్జనం చేస్తున్నారు.నవరాత్రి ఉత్సవాల లో భాగంగా అందరిని చల్లంగా చూడాలంటూ వైశ్య సంఘ భవనం లో నీ వాసవి మాత ఆలయం లో మహిళలు ప్రత్యేక పూజలు చేశారు.నిమజ్జనంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా పోలీసులు ముందు జాగ్రత్తలతో బందోబస్తు ఏర్పాటు చేశారు.

## ప్రధానమంత్రి మోడీ చిత్రపటానికి క్షీరాభిషేకం

**ప్రభాత వార్త కొనరావుపేట:**



కోనరావుపేట మండల కేంద్రంలో బిజెపి ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి శుక్రవారం క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షుడు మిరియాల కర్ బాలాజీ మాట్లాడుతూ పేద ప్రజల అభివృద్ధి కోసం నిత్యవసర వస్తువులపై జిఎస్టి భారం దేశ ప్రధాని తగ్గించాలని అన్నారు అందుకే హర్షం వ్యక్తం చేస్తూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలభిషేకం చేశామని అన్నారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు గొట్టే రామచంద్రం మాజీ జెడ్పిటిసి పల్లం అన్నపూర్ణ మహిళా మోర్చా అధ్యక్షురాలు జయ శ్రీ మాజీ వైస్ ఎంపీపీ రవీందర్ గౌడ్ నాయకులు జింక వెంకటి చింతల పరుశరాములు సురేష్ మోత్కమోహన్ రాములు నర్సయ్య లింబయ్య తదితరులు పాల్గొన్నారు

## మోడీ చిత్రపటానికి పాలాభిషేకం



**ధర్మపురి,ప్రభాతవార్త:**

వస్తు సేవలపై ప్రభుత్వం జీఎస్టీని తగ్గించినందుకు స్థానిక బిజెపి ఆధ్వర్యంలో శుక్రవారం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తో పాటు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్,ఇందూర్ పార్లమెంటు సభ్యులు ధర్మపురి అరవింద్ ల చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీఎస్టీ తగ్గింపుతో నిరుపేద మధ్యతరగతి కుటుంబాలకు ఎంతో మేలు జరుగుతుందని పేర్కొన్నారు. జీవిత బీమా, ఆరోగ్య బీమాలపై జీఎస్టీని పూర్తిగా రద్దు చేయడం కోట్లాదిమందికి లబ్ధి చేకూరుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు గాజు భాస్కర్, పిల్లి శ్రీనివాస్,బెజ్జారపు లవన్, పల్లేర్ల సురేందర్, స్తంభంకాడి శ్యామ్, తిరుమందాస్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## వేళాపాళా లేని విద్యుత్ కోతలు

**గొల్లపల్లి, ప్రభాతవార్త :**

మండల కేంద్రంలో విద్యుత్ కోతలతో గృహ వినియోగదారులు, వ్యాపారస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.గత కొద్దిరోజులుగా మరమ్మతుల పేరుతో వేలా పాలా లేకుండా విద్యుత్ కోతలు విధించటంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని వ్యాపారస్తులు అంటున్నారు.ప్రతి రోజు కనీస ముందస్తు సమాచారం లేకుండా నాలుగైదు సార్లు విద్యుత్ కోతలు ఏర్పడడం తో విద్యుత్ పై ఆధారపడి వ్యాపారం నిర్వహిస్తున్నవారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వ్యాపారస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.శుక్రవారం మండల కేంద్రంలో వినాయక నిమర్జన వేడుకలు జరుగుతుండగా విద్యుత్ అంతరాయం తో భక్తులు తీవ్ర అసౌకర్యానికి గురయ్యారు.ఇప్పటికైనా విద్యుత్ అధికారులు స్పందించి విద్యుత్ కోతలు విధించేటప్పుడు ముందస్తు సమాచారం అందించాలని విద్యుత్ వినియోగ దారులు,వ్యాపారస్తులు కోరుతున్నారు.

## చంద్రగ్రహణం సందర్భంగా ఈనెల 7న దేవాలయం మూసివేత

**ధర్మపురి, ప్రభాతవార్త:**

చంద్రగ్రహణం సందర్భంగా ఈనెల 7న ఆదివారం ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవాలయం తో పాటు అనుబంధ ఆలయమైన శ్రీరామలింగేశ్వర స్వామి దేవాలయాన్ని మూసివేయడం జరుగుతుందని దేవస్థానం ఈవో శ్రీనివాస్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఉదయం వేళలో పూజలు నిర్వహించిన అనంతరం మధ్యాహ్నం 1 గం.కు దేవాలయాన్ని మూసివేసి తిరిగి మరుసటి రోజు సోమవారం ఉదయం ఐదు గంటలకు సంప్రోక్షణ పూజలు, అభిషేకం నిర్వహించిన అనంతరం ఉదయం 9.30 గం. నుండి భక్తులు దర్శించుకోవచ్చని ప్రకటనలో ఆయన తెలిపారు.

# ధర్మపురి వార్త

## బిజెపి నాయకుల పల్లెనిద్ర కార్యక్రమం



**–రాబోయే స్థానిక ఎన్నికల్లో బిజెపి విజయమే లక్ష్యం**

**ఎండపల్లి, ప్రభాతవార్త:**

మండలంలో బిజెపి నాయకుల పల్లెనిద్ర కార్యక్రమం ప్రజల్ని మరింతగా ఆకర్షిస్తుంది, ప్రజల్లో స్థానిక సమస్యలు తెలుసుకొని, పరిష్కారం దిశగా అడుగులు వేస్తూ,రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి విజయమే లక్ష్యంగా భారతీయ జనతా పార్టీ , గ్రామాలల్లో ప్రజలకు మరింత దగ్గరగా మమేకమవుతుంది ,భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రాం చందర్ రావు ఆదేశాల మేరకు,జగిత్యాల జిల్లా అధ్యక్షులు యాదగిరి బాబు సూచనల మేరకు,జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం గోడిసెలపేట గ్రామంలో జరిగిన పల్లె నిద్ర కార్యక్రమానికి ఇన్చార్జిగా కస్తూరి లక్ష్మీనారాయణ పాల్గొనడం జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామ పెద్దలను గ్రామ ప్రజలను మర్యాదపూర్వకంగా కలుస్తూ స్థానిక సమస్యల పరిష్కారం దిశగా అడుగులు వేస్తూ, రాబోయే ఎన్నికలలో భారతీయ జనతా పార్టీకి మద్దతు ఇవ్వాలని కోరడం జరిగింది.అలాగే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రవేశ పెట్టిన కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి వివరించడం జరిగింది,విశ్వకర్మ పథకం ద్వారా లబ్ది పొందిన లబ్ధిదారులను కలిసి రాబోయే స్థానిక సంస్థల,జెడ్పిటిసి ,ఎంపీటీసీ ఎన్నికల్లో బిజెపి పార్టీకి ఓట్లు వేసి, ఓటు వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించవలసిందిగా ఈ సందర్భంగా వారిని కోరారు, అలాగే అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ ఫలాలను పొందాలని,రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి ఒక్కరు పోటీ చేయాలనీ సూచించడం జరిగింది. అనంతరం ముఖ్య అతిథులు కస్తూరి లక్ష్మీనారాయణ ను ఘనంగా శాలువాతో సన్మానించి సత్కరించారు,ఈ కార్యక్రమంలో ధర్మపురి అసెంబ్లీ కన్వీనర్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కొమ్ము రాంబాబు,ఎన్నికల ఇన్చార్జి మేడవేణి శ్రీనివాస్,మండల అధ్యక్షులు రావు హన్మంత రావు ,మండల కార్యదర్శి మామిడిపల్లి రమేష్ బూత్ అధ్యక్షులు నాగుల మల్లేశం, గంగాధరి రవి, కిసాన్ మోర్చా అధ్యక్షులు రమేష్ బీజేవైఎం కార్యదర్శి నవీన్,మండల కోశాధికారి సబ్బు సంతోష్,బిజెపి సీనియర్ నాయకులు ఏలేటి భాస్కర్ రెడ్డి,గోపు లక్ష్మణ్, గోపు కేశవ్,బొద్దుల నాగరాజ్ ,భోగ సురేష్ ,నాగుల శివ, అర్జున్ ,మనోజ్ ,అంజి, బజరంగ్ దళ్ కార్యకర్తలు,యూత్ సభ్యులు, వివిధ కుల సంఘాల పెద్దలు,పాల్గొన్నారు.

## జీఎస్టీ తగ్గింపుతో ప్రజలకు ఎంతో లాభం

**బీజెపి జిల్లా అధ్యక్షులు యాదగిరి బాబు**

**జగిత్యాల, బ్యూరో ప్రభాత వార్త:**

గతంలో అధికారంలో ఉన్న కేంద్ర ప్రభుత్వాలు ప్రజలపై పన్నులు వేసి ఖాజానా నింపుకొంటే కేంద్రంలోని మోడీ ప్రభుత్వం జీఎస్టీ పన్నులను తగ్గించి దేశ ప్రజలకు ఎంతో మేలు చేసిందని బిజెపి జగిత్యాల జిల్లా అధ్యక్షులు డా. యాదగిరి బాబు అన్నారు. శుక్రవారం జగిత్యాల బిజెపి కార్యాలయంలో జరిగిన సమావేశంలో యాదగిరి బాబు మాట్లాడారు. కేంద్రంలో మోడీ సారథ్యంలోని బిజెపి ప్రభుత్వం ప్రపంచ స్థాయిలో దేశ ఖ్యాతిని పెంచుతూ దేశ ప్రజలను ఆర్థికంగా బలోపేతం చేయడానికి కృషి చేస్తోందన్నారు. దేశ ప్రజలకు దసరా కానుకగా ప్రతి పౌరుడికి, కుటుంబానికి అవసరమయ్యే వస్తువులపై జిఎస్టి పన్నులను భారీగా తగ్గించడం సంతోషకరమన్నారు. దేశ ప్రజలకు అవసరమయ్యే వస్తువులపై జీఎస్టీ 18 శాతం ఉన్న దాన్ని 5 శాతానికి తగ్గించి భారీ ఉపశనం ఇచ్చిందన్నారు. ప్రతి ఒక్కరికి ఆరోగ్య భీమా అందించాలనే లక్ష్యంతో హెల్త్ ఇన్సూరెన్స్ లపై జిఎస్టీని ఎత్తి వేసిందన్నారు. రైతులకు వ్యవసాయ యంత్రాలు, పరికరాలపై జిఎస్టీని 12 నుంచి 5 శాతానికి తగ్గించిందన్నారు. పేద, మధ్య తరగతి కుటుంబాల్లోని పిల్లలకు మేలు చేసేలా నోట్ బుక్స్, రబ్బర్లు, పటాలపై పూర్తిగా జీఎస్టీ ని ఎత్తి వేసిందన్నారు. అలాగే మోటారు వాహనాలపై 28 నుంచి 18 శాతానికి జీఎస్టీ రేట్ ను తగ్గించిందన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా ప్రధాన కార్యదర్శులు ఎదులాపురం శ్రీనివాస్, నలువాల తిరుపతి, పిల్లి శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు కొక్కు గంగాధర్, జిల్లా ఉపాధ్యక్షురాలు సాంబారి కళావతి, అనుమల్ల కృష్ణ హరి, మీడియా కన్వీనర్ భూమి రమణ, జూంబర్తి దివాకర్ తోపాటు పలువురు ఉన్నారు.

# వినాయక నిమజ్జనానికి అన్ని ఏర్పాట్లు పూర్తి

**-కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ, ఎస్పీ మహేష్ బి గితే**

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:



సిరిసిల్లలో శనివారం నిర్వహించనున్న వినాయక నిమజ్జనానికి పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ ఆదేశించారు. వినాయక విగ్రహాల నిమజ్జనానికి సిరిసిల్లలోని మానేరు తీరంలోని బ్రిడ్జి వద్ద చేస్తున్న ఏర్పాట్లను కలెక్టర్, ఎస్పీ మహేష్ బి గితే పలు శాఖల అధికారులు శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్, ఎస్పీ మాట్లాడుతూ వినాయక మంటపాల నిర్వాహకులు తమ విగ్రహాలను భక్తి శ్రద్ధల మధ్య వేడుకలు నిర్వహిస్తూ వైభవంగా తరలించాలని సూచించారు. ప్రజా ప్రతినిధులు, యువత ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ముందుకు వెళ్ళి, వేడుకలను విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. వినాయక నిమజ్జన స్థలం వద్ద విద్యుత్ దీపాల ఏర్పాటు, ఇతర సౌకర్యాల విషయంలో పక్కా ప్రణాళికతో ఉండాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ ఆదేశించారు. వినాయక విగ్రహాలు వచ్చే, వెళ్లే దారిలో ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలని, స్టేజ్, కూర్చునేందుకు కుర్చీలు వేయించాలని, క్రేన్స్ సిద్ధంగా ఉంచాలని సూచించారు. కళాకారులతో ప్రదర్శన ఏర్పాటు చేయించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల ఆర్డీవో వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా, ఆయా శాఖల అధికారులు, పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

# గణనాథులను దర్శించుకున్న మంత్రి అడ్లూరి



గొల్లపల్లి, ప్రభాతవార్త :

మండల కేంద్రంలో ప్రతిష్టించిన గణనాథులను సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ స్థానిక నాయకులతో కలిసి దర్శించుకున్నారు. నవరాత్రి ఉత్సవాలలో భాగంగా వినాయక మండపాల లో ప్రతిష్టించిన గణనాథులను సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అది దేవుడు అందరిని చల్లంగా చూడాలని కోరుకున్నారు.ఈ సందర్భంగా మండపాల నిర్వాహకులు ఘన స్వాగతం పలికారు దర్శనానంతరం శాలువాలతో సత్కరించి స్వామి వారి ప్రసాదం అందజేశారు.ఈ కార్యక్రమాలలో వినాయక మండపాల నిర్వాహకులు ,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముస్కు నిశాంత్ రెడ్డి,ఏ ఎం సి చైర్మన్ భీమ సంతోష్, వైస్ చైర్మన్ పురపాటి రాజిరెడ్డి,నాయకులు రాపల్లి గంగన్న, కొండ్ర గంగరెడ్డి,కట్ట లక్ష్మణరావు,జెరిపోతుల కొమురయ్య, నేరెళ్ల మహేష్,మండపాల నిర్వాహకులు పాల్గొన్నారు.

# గణేష్ నిమజ్జనోత్సవానికి భద్రతా ఏర్పాట్లు పూర్తి





జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

**గణేష్ శోభాయాత్ర వెళ్ళే మార్గాల్లో 600 సి.సి కెమెరాలతో నిఘా**

**జిల్లావ్యాప్తంగా 1000 మంది పోలీసు అధికారులు, సిబ్బందిచే పటిష్ట బందోబస్తు**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

గణేష్ నిమజ్జనోత్సవానికి భద్రతపరమైన ఏర్పాట్లు పూర్తి చేశామని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లా వ్యాప్తంగా 1000 మంది పోలీస్ అధికారులు , సిబ్బందిచే పటిష్ట బందోబస్తును ఏర్పాటు చేయడం జరిగిందని, ఆదేవిదంగా గణేష్ శోభాయాత్ర వెళ్ళే మార్గాల్లో 600 సి.సి కెమెరాలతో నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా ఎస్పి అశోక్ కుమార్ ఐపిఎస్ తెలిపారు. జగిత్యాల పట్టణ లో గణేష్ శోభాయాత్ర వెళ్ళే మార్గంలు అయన టవర్ సర్కిల్, లడ్డూ కాజా, తీన్ ఖని, నిమర్జనం జరిగే చింత కుంట చెరువు ప్రాంతాలను ఎస్పీ పరిశీలించారు.ఈ సందర్భంగా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ.... జిల్లా పరిధిలోని అన్ని ప్రాంతాల్లో జరిగే గణేష్ నిమజ్జనోత్స్నవ ప్రశాంతంగా జరుగుతున్నాయన్నారు. వినాయక నిమజ్జనం కోసం కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయడం జరిగింది అని నిమజ్జన ప్రాంతాల్లో భారీ క్రేన్ లను ఏర్పాటు చేశామన్నారు. వినాయక నిమజ్జనానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సజావుగా సాగేందుకు జిల్లా పరిధిలో 24 శ్రీ 7 పని చేస్తూ భద్రత పరంగా పూర్తి స్థాయిలో ముందస్తు ప్రణాళిక ప్రకారం ఎక్కడ ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా చర్యలు తీసుకున్నామన్నారు. విజిబుల్ పోలిసింగ్ తో పాటు సీసీటీవీల పై దృష్టి సారించామని,ప్రజలకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా అధికారులంతా సమన్వయంతో పని చేస్తున్నారన్నారు. పోలీసు వారి యొక్క సూచనలకు అనుగుణముగా నిర్వాహకులు, ఉత్సవ కమిటీ సభ్యులు నడుచుకొని ప్రశాంతముగా నిమర్జనం పూర్తి అయ్యేలా సహాయ సహకారాలు అందించాలని కోరారు. స్థానిక గజ ఈతగాళ్ల ను నిమర్జన ప్రాంతములో అందుబాటులో ఉంచమని, శోభాయాత్ర వెళ్ళేమార్గం లో ఇతర శాఖ ల యొక్క సమన్వయము తో ఎటువంటి అవాంతరములు తలెత్తకుండా పటిష్టమైన చర్యలను తీసుకుంటు న్నామని తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో డిఎస్పీ,రఘు చందర్, ఇన్స్పెక్టర్లు, శ్రీనివాస్ ఆరిఫ్ అలీ ఖాన్, కరుణాకర్ , రామ్ నర్సింహారెడ్డి, రవి, , మరియు రిజర్వ్ ఇన్స్పెక్టర్లు కిరణ్ కుమార్, వేణు, ఎస్. ఐ లు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే సంజయ్ కుమార్‌ను పరామర్శించిన ఎమ్మెల్సీ రమణ

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్‌కుమార్‌కి ఎడమ కాలు ఫ్రాక్చర్ కాగా శుక్రవారం ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎల్ రమణ



ఆయనను తన నివాసంలో కలిసి పరామర్శించి, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

# బై.. బై ... గణేషా

- పెద్దపల్లిలో ఘనంగా గణేష్ నిమజ్జన వేడుకలు
- గణేశుని దీవెనలతో పెద్దపల్లి ప్రజలు సుఖ సంతోషాలతో విరజిల్లాలి
- పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు

పెద్దపల్లి, ప్రభాతవార్త:





గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో ముగింపులో భాగంగా నిమజ్జన వేడుకలు పెద్దపల్లిలో ఘనంగా జరిగాయి. పురపాలక సంఘం ఆధ్వర్యంలో పెద్దపల్లి పట్టణంలోని మినీ ట్యాంక్ బండ్ (ఎల్లమ్మ గుండమ్మ చెరువు)లో నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించారు. పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు, మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్, పెద్దపల్లి ఎసిపి గజ్జి కృష్ణ నిమజ్జనానికి వచ్చిన చెరువు వద్దకు వచ్చిన గణనాథులకు పూజలు చేసి, నిమజ్జనం చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత తొమ్మిది రోజులగా దీప, ధూప, నైవేద్యాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా పూజలందుకొని గంగమ్మ ఒడికి చేరుతున్న సందర్భంగా ప్రజలందరినీ సుఖసంతోషాలతో, పాడి పంటలతో చల్లగా చూడాలని ఆ గణనాథుని వేడుకున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు పెద్దపల్లి ఎసిపి గజ్జి కృష్ణ ఆధ్వర్యంలో గట్టి పోలీసు బందోబస్తు చేపట్టారు. అన్ని శాఖలు సమన్వయంగా నిమజ్జన వేడుకలకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా జరిపించారు. మధ్యాహ్నం నుంచి శోభయాత్రలతో పెద్దపల్లి పట్టణం మారుమోగింది. మధ్యాహ్నం నుంచి మరుసటి రోజు వేకువజాము వరకు గణనాథులను నిమజ్జనం కొనసాగించారు. ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ నాయకులు కలవేన మహేందర్, గుజ్జుల కుమార్, కటికనపల్లి రవికుమార్, దొడ్డుపల్లి జగదీష్ తదతరులున్నారు.

## ఆనందోత్సాహాలతో వినాయకుడి నిమజ్జనం

**-భక్తి, శ్రద్ధలతో శోభాయాత్ర నిర్వహించిన అధికారులు, సిబ్బంది**

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:





వినాయక నవరతి ఉత్సవాల్లో భాగంగా జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ఏర్పాటు చేసిన గణనాథుడికి కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ శుక్రవారం పూజలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ లోని ఆయా శాఖల అధికారులు, సిబ్బంది వినాయకుడి భక్తి శ్రద్ధలతో శోభాయాత్ర వైభవంగా నిర్వహిం చారు.సిరిసిల్ల మానేరు తీరంలో నిమ జ్జనం చేశారు. కార్యక్రమంలో వేములవాడ ఆర్డీవో రాధాభాయ్, కలెక్టరేట్ ఏఓ రాంరెడ్డి, జడ్పీ సీఈవో వినోద్ కుమార్, జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీ రాజం, కలెక్టరేట్ పర్యవేక్షకులు శ్రీకాంత్, రాంచందర్, ప్రవీణ్,లీడ్ బ్యాంక్ మేనేజర్ మల్లికార్జునరావు, డీటీసీపీఓ అన్సార్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.